# మెహెర్‌బాబా వార్షిక సభ్యత్వం

చాలామంది బాబా ప్రేమికులు తమ వార్షిక సభ్యత్వం బాకీలున్నారు. కొందరయితే, రెండు మూడేళ్ళనుంచి బకాయిపడ్డారు. వీరందరికీ ప్రత్యేకంగా Subscription due అని **రెడ్ కలర్** అడ్రస్సులు స్లిప్‌లు అంటించడమైనది. ఈ ఏడాది నేటిదాకా సభ్యత్వం పంపినవారు కేవలం 300 మంది మాత్రమే. ఐనప్పటికీ ప్రతినెలా క్రమం తప్పక మెహెర్‌బాబా సంచికలు అందరికీ పోస్టులో పంపుతున్నాం. దయచేసి Subscription due వున్నవారు తమ సభ్యత్వం వెంటనే పంపి సహకరించవల్సిందిగా కోరుతున్నాం.

అలాగే, జీవిత సభ్యత్వం రెండు దఫాలు చెల్లించినవారు కూడా, మొదటి దఫా చెల్లించి కొన్నేళ్ళు పైబడినా వారి రెండవ విడత సభ్యత్వం నేటిదాకా పంపలేదు. దయచేసి తమ రెండవ విడత తక్షణం పంపవల్సిందిగా మనవి.

బాబా ప్రేమికులు తమ బంధు, మిత్రులందరిచేత మెహెర్‌బాబా సంచిక జీవిత సభ్యులుగా చేర్పించి పత్రిక పురోభివృద్ధికి సహకరించ ప్రార్థన.

---

# న్యూ న్యూ సైట్

మెహెరాబాద్ 41వ అమరతిథి కార్యక్రమునకు విచ్చేయువారు ట్రస్టువారికి అమరతిథి డొనేషన్లు రు.50/- చొప్పున వసతి కొరకు తక్షణం పంపి తమ పేర్లు నమోదు చేయించుకొనగలరు. ఆలస్యంగా వచ్చి, రు.100/- చెల్చించిన వారు ఈ సంవత్సరము **న్యూ న్యూ సైట్‌లో** వసతి కేటాయించడమౌతుంది. నూసైట్‌కు మరో కిలోమీటరుకు పైబడిన దూరంలో **న్యూ న్యూ సైట్** ఉందని గమనించగలరు.

---

# పత్రిక సకాలంలో

మెహెర్‌బాబా మాసపత్రిక మీకు సకాలంలో రాకుంటే దయచేసి శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841, శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- 94403-65640, హైదరాబాద్‌లను సంప్రదించగలరు.


Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/ RNP/789/2009-11, Dt.07-01-2009


# మెహెర్‌బాబా


**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి : 8 సంచిక: 08 హైదరాబాద్ 2009 డిశంబరు పేజీలు: 40

**Please visit : www.srimeherbaba.com** **వార్షిక సభ్యత్వం : రూ.100/-**




# మల్లిక్ ఆడియో సిడీలు

మల్లిక్ బృందం సమర్పించు ఆడియో సిడీలు అమరతిథి జనవరి 31న ఆవిష్కరించనున్నామని సంగీతాభిమానులు తమ క్యాసెట్లు రిజర్వు చేయించుకోవాలని మరిన్ని వివరాలకు ఫోన్ - 9849821513 సంప్రదించగలరు.

# ఏలూరు సెంటర్ 57వ వార్షికోత్సవం

ఏలూరు పట్టణంలోని కట్టాసుబ్బారావు తోటలో గల అవతార్ మెహెర్‌బాబా సెంటర్ 57వ వార్షికోత్సవం 2009 డిశంబరు 29, ఉ॥ 6 నుండి సా॥ 4 గంటల వరకూ నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు.

బాబావారి సందేశములపై ప్రసంగములు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు సెంటర్ అధ్యక్షులు శ్రీ పసుమర్తి సత్యన్నారాయణ తెలిపారు.

# హిందూపూర్‌లో ఏకాహం.

అనంతపురం జిల్లా హిందూ పురంలోని మారుతీ లాడ్జ్ (కె.ఎల్.రోడ్) ఆవరణలో 2010 మే ఒకటి- రెండు తేదీలలో ఉదయం 7 నుండి మర్నాడు 7 గంటల వరకు మెహెర్‌బాబా ఏకాహం నిర్వహించవలెనని తలపెట్టినట్లు సెంటర్ కార్యదర్శి శ్రీ యం.శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏకాహంలో పాల్గొనదలిచవారు తమ వివరాలు 9441081623, - 9908854805, 08556- 222293 సంప్రదించవల్సిందిగా మనవి చేశారు.

**కొత్త పుస్తకం**

# న మే భక్తః ప్రణశ్యతి

**అ**వతారుని సేవలో తరించి, ధన్యులైన ఓ 50 మంది బాబా ప్రేమికుల విశేష జీవనరేఖాచిత్రాలతో కూడిన ఒక చక్కని గ్రంధాన్ని **న మే భక్తః ప్రణశ్యతి** పేరిట - పలువురి బాబా ప్రేమికులకు, ముఖ్యంగా యువతరానికి ఉపయోగపడేలా, 400 పుటలతో, మెహెర్‌బాబా మాసపత్రిక రూపొందించింది.

త్వరలో మీ ముందుకు రానున్న ఈ గ్రంధాన్ని ప్రతి ఒక్కరూ ప్రేమతో ఆస్వాదించగలరు.

**కాగా, ఈ పుస్తకం విడుదల గురించిన వివరాలు జనవరి 2009 సంచికలో పరిశీలించగలరు.**

**- మల్లాది కృష్ణానంద్, సంపాదకులు**





# బాబా సందేశం



**Do not act out wordly, what you are not in wordly The greatest sin is hypocricy**

**మనము లోపల లేని దానిని బైటకు ప్రదర్శించరాదు త్రికరణశుద్ధి రాహిత్యం కంటే మించిన పాపమే లేదు**

**- మెహెర్‌బాబా**


గౌరవ సంపాదకులు

**మల్లాది కృష్ణానంద్**

**99595-53218,**

**krishnanandm@yahoo.com**

**వ్యవస్థాపకులు:**

**దశిక ప్రసాదరావు**

040-65699611

040-64542370


# లోపలి పేజీలలో...


| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | ప్రతాప్ ఆహిర్ | 6-15 |
| 3. | మెహెరామాయి | 16-19 |
| 4. | లార్డ్‌మెహెర్ | 20-28 |
| 6 | నిజామాబాద్ సహవాస్ | 29-31 |
| 7. | వార్డ్ పార్ట్స్ | 32-33 |
| 8. | మా మాటలు | 34-35 |
| 9. | బాటసారులు | 36-37 |
| 10. | ఆంధ్రా రెస్ట్‌హౌస్ | 38 |
| 11. | జీవిత సభ్యులు | 39 |
| 13. | జీవిత సభ్యులు | 39 |



**ఉత్తర ప్రత్యుత్తరాలకు**

ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218


## మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

# అవతారుని 41వ అమరతిథి

41వ అవతారుని అమరతిథి సందర్భంగా 2010 జనవరి 30 ఉదయం 8 గంటల నుండి ఫిబ్రవరి 1, మధ్యాహ్నం 12 గంటలదాకా ఎగువ మెహెరాబాద్‌లోని బాబా సమాధి సమక్షంలో పలు కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు, యావన్మంది బాబా ప్రేమికులు అమరతిథికి హజరుకావల్సిందిగా బాబా ట్రస్ట్, చైర్మన్, శ్రీ భావూకల్చూరి ఒక ప్రకటనలో కోరారు. యాత్రీకులను జనవరి 30 ఉదయం 8 గంటల నుంచి మెహెరాబాద్‌లో ఏర్పాటుచేసే బసలోనికి అనుమతిస్తారని ఆయన అన్నారు. అమరతిథికి హాజరు కాగోరువారు దిగువ మెహెరాబాద్‌లో తగిన వసతి సౌకర్యం పొందగోరువారు, "**అమరతిథి డొనేషన్స్ పేరున** రూ.50/- మనీ ఆర్డర్ లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా **2010 జనవరి 7లోగా** అందునట్లు ఈ క్రింది అడ్రస్సుకు పంపవల్సింది. ఈ నగదు పంపుతూ అమరతిథిలో పాల్గొనే స్త్రీ, పురుషుల వివరాలు విడివిడిగా ప్రత్యేకంగా తెలియజేయవల్సిందిగా ఆయన కోరారు.

**అడ్రస్సు - అమరతిథి డొనేషన్స్, అవతార్ మెహెర్‌బాబా పి.పి.సి. ట్రస్టు, పోస్ట్‌బ్యాగ్ నెం. 31, కింగ్స్ రోడ్, అహ్మద్‌నగర్, మహరాష్ట్ర - 414 001.**

జనవరి 30 నుండి మెహెరాబాద్‌కు విచ్చేయు ప్రేమికుల సౌకర్యార్థం అహ్మద్‌నగర్ రైలు స్టేషన్, బస్టాండ్‌లనుండి స్థానిక ఆర్.టి.సి బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సాంస్కృతిక కార్యక్రమాలో పాల్గొనగోరువారు శ్రీ మెహెర్‌నాథ్. బి.కల్చూరీ,అవతార్ మెహెర్‌బాబా పి.పి.సి ట్రస్టు, పోస్ట్ బ్యాగ్ నెం.31, కింగ్స్ రోడ్, **అహ్మద్‌నగర్,** మహారాష్ట్ర-414 001, చిరునామాకు 2009 డిసెంబరు 31వ తేదీ లోపల తెలియచెయ్యాలని వారు కోరారు. అలాగే పరుపులు అద్దెకు తీసుకొనదలచినవారు రూ.45/- చొప్పున ఈ క్రింది అడ్రస్సుకు పంపవల్సింది. **శ్రీ అశోక్ సేర్, విలాస్ మండప్, శని చౌక్, జునా మంగల్‌వార్ బజార్, అహ్మద్‌నగర్, మహారాష్ట్ర - 414 001.** ముందుగా అమరతిథి డొనేషన్స్ పంపలేనివారు, దిగువ మెహెరాబాద్‌లోని ఎంక్వైరీ కౌంటర్‌లో రూ.100/- చెల్లించి ఎంట్రీ టోకెన్ పొందవచ్చునని శ్రీ భావూ పేర్కొన్నారు.

**కాగా, మెహెరాబాద్‌లోని ఆంధ్రా రెస్ట్ హౌస్‌లో కూడా ఈ దఫా సుమారు 110 మందికి పైగా వసతి సౌకర్యం కల్పించనున్నట్లు కార్యదర్శి శ్రీ వై.యస్. రావ్ (09848111671) తెలిపారు.**

అమరతిథికి మెహెరాబాద్‌దాకా వెళ్ళలేనివారు, అవతారుడు సమాధి అయిన రోజు - జనవరి 31న, మధ్యాహ్నం 12 నుండి 12.15దాకా వారెక్కడున్నా సరే, బాబావారిని స్మరిస్తూ మౌనం వుండవల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ రోజున సమీప బాబా సెంటర్‌ను తప్పక సందర్శించవల్సిందని సూచించారు.





సంపాదకీయం

# మెహెరా

మానవాళికి మెహెర్‌బాబా ఇచ్చిన సందేశం ఏమంటే **'ప్రేమ'.** ప్రతి ఒక్కనిలో భగవంతుడున్నాడు. ఆ భగవంతుడిని ప్రేమతో పలకరించండి. ఎవరినీ ద్వేషించవద్దు. నిన్ను ద్వేషించేవానిని సయితం ప్రేమించండన్నది బాబావారి ఉవాచ. మెహెర్‌బాబా ఇంకా ఏమన్నారంటే - To love God as He ought to be loved, we must live for God and die for God, knowing that the goal of life is to love God, and find Him as our own self.

మెహెర్‌బాబావారిచ్చిన ఈ సందేశాన్ని తు.చ. తప్పక ఆచరణలో అమలుచేసి నిరూపించిన మెహెర్‌బాబా ప్రేమికులు ఎందరో వున్నారు. వారిలో ముఖ్యంగా పేర్కొనదగినవారు బాబా మండలి సభ్యులు. మెహెర్‌బాబా స్త్రీ మండలి సభ్యులు- మెహెరా జహంగీర్ ఇరానీ, అలాగే, బాబా సోదరి - మణిజా ఇరానీలలో, - - **మెహెరా** భక్తి పూర్వక ప్రేమారాధనకు, **మణిజా ఇరానీ** సేవా కార్యక్రమాలకు ప్రతీకలని మెహెర్‌బాబా స్వయంగా పేర్కొన్నారు.

" నేను నా సోదరి మణిని ఎలా ప్రేమిస్తానో, అలాగే, మెహెరాను ప్రేమిస్తున్నానని" మెహెర్‌బాబా స్పష్టం చేశారు. 17 సంవత్సరాల వయస్సులో మెహెరా, ఆమె తల్లి దౌలతామాయి మెహెరాబాద్‌లోని బాబావారి ఆశ్రమంలో 1920వ దశకంలోనే చేరారు.

తొలినాళ్ళలో దౌలతామాయి సద్గురు బాబాజాన్ శిష్యురాలు. సాకోరీలోని ఉపాసనీ మహారాజ్ ఆశ్రమానికి తన కుమార్తెలతో ఆమె వెళ్తుండేది. అనంతరం, వీరు మెహెర్‌బాబా పాదాల చెంతకు చేరారు. స్వచ్ఛమైన, నిర్మలమైన, పవిత్రమైన ప్రేమకు ప్రతీక మెహెరా అని మెహెర్‌బాబా పలుమార్లు ఆమెను అభివర్ణించారు. నన్ను ప్రేమించవలసిన రీతిలో ఆమె నన్ను ప్రేమిస్తున్నదని బాబా అన్నారు. అది దైవీ సంబంధమైన దివ్య ప్రేమ. మెహెర్‌బాబా 1969 జనవరి 31న మెహెరాజాద్‌లో భౌతిక శరీర త్యాగం చేశాక, అవతారుని ధ్యాసలోనే ఆమె పరితపించింది. ఈ సమయంలో ఎవరూ ఊహించనిరీతిలో మెహెరాజాద్‌లో ఆమె వుండే గది కిటికీ తెరవగానే కనిపించే పెద్ద అశ్వద్ధ వృక్షం మానుపై, ఎవరో చెక్కినట్లు అవతారుని ముఖచిత్రం స్పష్టంగా ఏర్పడింది. మెహెరా బయట ప్రపంచంకేసి చూడగానే బాబా కనపడేలా ఈ చిత్రం చిత్రంగా ఏర్పడింది. ఇది ఎందరినో సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. ఎందరో ఈ చిత్రాన్ని చాలా దగ్గర నుంచి తమ కెమెరాలతో ఫోటోలు తీసుకున్నారు. మెహెర్‌బాబా పట్ల మెహెరాకు గల ప్రేమ, ఆరాధ్యభావం వల్ల ఆమెను ఓదార్చేలాగా అవతారుని ముఖచిత్రం ఆ చెట్టు మానుపై ఏర్పడిందని బాబా ప్రేమికులు నమ్ముతారు. **మెహెరా** - బాబాలో ఐక్యమవగానే ఆ అశ్వద్ధ వృక్షంపై బాబా చిత్రం కూడా కనుమరుగయింది. ఇదంతా స్వయంగా చూసి తరించిన తెలుగు బాబా ప్రేమికులు అనేకమంది ఉన్నారు. అవతారుని సమక్షంలో ఎంతో నిరాడంబరంగా జీవితం గడిపిన ధన్యజీవి - మెహెరా. ఆమె భగవంతుని ప్రేమకు ప్రతిబింబం. డిశంబరు 25 - ఆమె జన్మదినోత్సవం. అవతారుని ధ్యాసలో అనుక్షణం గడిపిన మెహెరామాయిని ఆ రోజున క్షణకాలం స్మరించుకుందాం.

### పాత జ్ఞాపకాలు... అరవై ఏళ్ళ క్రితం నాటి మాట

# ప్రతాప్ ఆహిర్



పూనే నివాసి, ప్రతాప్ ఆహిర్ బాబా ప్రేమికులందరికీ సుపరిచితులే. ప్రతాప్‌జీ 10 -15 సంవత్సరాలకంటే తక్కువ వయస్సులోనే బాబాను తొలిసారిగా దర్శించుకున్నారు. ఆనాటి నుండీ నేటిదాకా బాబా కొంగునువిడువక నిత్యం ఆయన ధ్యాసలోనే గడుపుతున్న ధన్యజీవి ఆయన. పూనే బాబా సెంటర్‌కు చక్కని గాయకుల బృందం వుంది. ఈ బృందంలో ప్రతాప్‌జీ ముఖ్యులు. బాబా ఎదుట ఎన్నోమార్లు ఈ బృందం అనేక పాటలుపాడి అవతారుని మెప్పుపొందారు.

ఈ సంచికలో మెహెర్‌బాబా సమక్షంలో అతిసన్నిహితంగా గడిపిన ప్రతాప్ ఆహిర్ గురించి మెహెర్‌బాబా పాఠకులకు ప్రత్యేకంగా పరిచయంచేసే ప్రయత్నం చేస్తున్నాం. అడుగడుగునా అవతారుని నీడలో, ఆయన సూచనలు, ఆదేశాలుతో గడిపిన వీరి జీవనరేఖా చిత్రాన్ని ఓసారి పరిశీలించండి.

మన రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో తరచు జరుగుతున్న బాబా సహవాస్ కార్యక్రమాలకు ప్రత్యేక అతిధిగా, వక్తగా, గాయకునిగా హాజరవుతున్న ప్రతాప్‌జీతో ఈ దఫా మీరు ఆయన్ని స్వయంగా కల్సి మాట్లాడే ప్రయత్నం చేయండి. మెహెర్‌బాబాతో గల వారి మరిన్ని అనుభూతుల్ని, అనుభవాలను వారితో నేరుగా అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయండి. వ్యాస విస్తీర్ణ భీతితో అనేక విషయాలను క్లుప్తంగా ప్రస్తావించడం జరుగుతుందని పాఠకులకు తెలుసు.





**ఇకపై, మెహెర్‌బాబాతో ప్రతాప్‌జీ - పాత జ్ఞాపకాల దొంతర్లను ఆయన మాటల్లోనే ఆలకించండి. - ఎడిటర్.**

నేను పుట్టి పెరిగిందంతా పూనేలోనే. 1950 అక్టోబర్ 16న నేను తొలిసారిగా మెహెర్‌బాబాను పూనే గురు ప్రసాద్‌లో దర్శించుకున్నాను. అప్పట్నుంచీ నేను బాబా కొంగును అంటిపెట్టుకునే వున్నాను. మరో విశేషం ఏమంటే, నేను తొలిసారిగా బాబాను దర్శించుకున్న రోజు నా పుట్టినరోజు కూడా అయింది.

ఆ ఏడాది మా పూనే భజన బృందాన్ని బాబా ఎదుట పాటలు పాడేందుకు డిశంబరు నెలలో మహాబలేశ్వర్‌కు ఆహ్వానించారు. బాబా ఎదుట పాటలు పాడేందుకు వెళ్ళే ముందర, మా గురించి వివరాలు, ఫోటోలు గట్రా అడిగి తీసుకున్నారు. మధుసూదన్ పాండే, అలాగే నరేంద్ర థాడే ఫోటోలు వెనకాతల ఏదో రాశారు. అదేమంటే ఈ యిద్దరిలో ఒకరు, అవసరమైతే బాబా దగ్గర ఓ వారం పదిరోజులు వుండవల్సి వస్తుందన్నట్లు రాశారు. అలాగే ఆ తర్వాత తిరిగి మా ఫోటోలు మాకిచ్చేశారు. మేమందరం బాబా ఎదుట పాటలు పాడేందుకు అన్నివిధాల తయ్యారయి. డిశంబరు 24న పూనే నుంచి మహాబలేశ్వర్‌కు ప్రయాణమయ్యాం. అక్కడకు చేరగానే, బాబావారున్న చిన్న గదిలోకి మమ్మల్ని తీసుకెళ్ళారు.

అందరిలోకి నేనే చాలా చిన్నవాడ్ని. బాబా నన్ను చూడగానే- నా దగ్గర కొన్ని రోజులు వుంటావా? అని అడిగారు. నేను ఏమీ ఆలోచించకుండానే **సరే బాబా** అనేశాను. దాంతో బాబా సంతోషంగా, ఈ కుర్రాడిని తన వద్ద కొన్ని రోజులు ఉంచేందుకు తగిన ఏర్పాట్లు చేయమన్నారు.

అనంతరం- భజన కార్యక్రమం ప్రారంభమయింది.

నేను కూడా ఓ పాట బాబా వారి ఎదుట పాడినాను.

మాలో అందరికీ ఒక్కొక్కరికి ఒక్కొక్క పాట చొప్పున పాడే అవకాశం ఇచ్చారు.

నరేంద్ర థాడే వంతు వచ్చింది. థాడే వణికిపోతున్నాడు. దాంతో థాడేతో బాబా ఏమన్నారంటే, ఈ గదిలో నీతోపాటు వున్న వాళ్ళందరూ నీకు బాగా తెలిసిన వాళ్ళేనని అనుకో. లేదా, ఈ గదిలో ఎవరూ లేరనైనా అనుకుని, ధైర్యంగా ఓ పాట పాడమని థాడేని ప్రోత్సహించారు. అలాగ, థాడే ఓ పాట పాడాడు.

నేను పాట పాడటం పూర్తయ్యాక, నన్ను తన దగ్గరగా పిల్చి ఆయన పాదాల దగ్గర కూర్చోబెట్టుకున్నారు. ఈ భజన గీతాలు కార్యక్రమం సుమారు 2-3 గంటలపాటు కొనసాగింది.

# మెహెరామాయి పుట్టిన రోజు

ఆ మర్నాడు అంటే డిశంబరు 25. క్రిస్మస్ పండుగ రోజున కూడా బాబా ఎదుటకు మమ్ముల్ని తీసుకెళ్ళారు. ఆ రోజు మెహెరామాయి పుట్టిన రోజు. ఆ రోజున ఉదయాన్నే, ఆమె జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

ఆ తర్వాత మా బృందంతో భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమం చాలాసేపు జరిగింది.

**ఆ తర్వాత నా దగ్గర ఉండటానికి ఇష్టమేనా?** అని బాబా నన్నడిగారు.

ఇంటికి తిరిగి వెళ్ళి , నా దగ్గరకు వస్తావా? లేదా, ఇప్పట్నుంచీ వుండి పోతావా? అని బాబా తిరిగి నన్ను అడిగారు.

నేను ఈ రోజు నుంచి ఉండమన్నా ఉంటాను. ఎందుకంటే ప్రస్తుతం స్కూలు వార్షికోత్సవ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందువల్ల నేనిప్పట్నించీ వున్నా- నా పాఠాలు ఏమీ మిస్‌కాను, అని అన్నాను.

అయినా కూడా బాబా ఏమన్నారంటే- నన్ను తిరిగి పూనే వెళ్ళి స్కూలు ప్రిన్స్‌పాల్ పర్మిషన్ తీసుకుని తన వద్దకు రమ్మన్నారు.

దాంతో అందరం పూనేకు తిరిగి వెళ్ళిపోయాం.

డా॥ రాంచందర్ గాడేకర్ మా బృందంలో అందరికన్నా పెద్దవాడు. ఆయన ప్రభుత్వ ఉన్నతోద్యోగి. గొప్ప హోదాలో వున్నారు. ఆ రోజుల్లోనే గెజిటెడ్ అధికారి ఆయన. ఇంత అయివుండి కూడా, తెలియని ఆనందంతో చిన్న పిల్లవాడిలా కేరింతలు కొడుతూ, మా తిరుగు ప్రయాణంలో నడిరోడ్డుపైనే డాన్స్ చేశారు. ఆయన ఆనందానికి అవధులు లేవు. ఎందుకయ్యా అంటే, తమ పూనే బృందంలోని ఒకనికి బాబావారి చెంత కొద్ది రోజులు ఉండేందుకు అవకాశం దొరికిందని ఆయన సంబరపడ్డారు. ఆనాటి డా॥ గాడేకర్ ఆనందం నా కళ్ళ ఎదుట ఇంకా కనబడుతోంది. మాటల్లో వర్ణించలేని ఆనందం ఆయన అనుభవించారు.

ఆ తర్వాత పూనేకు తిరిగి వచ్చాక, మా స్కూలు ప్రిన్స్‌పాల్ దగ్గర పర్మిషన్ తీసుకున్నాను. నేను బాబా దగ్గరకు మహాబలేశ్వర్ వెళ్ళేందుకు ఓ రోజుముందుర శ్రీ గాడేకర్, నన్ను, శ్రీ నరేంద్ర థాడేను వెంటబెట్టుకుని, పూనేలో ఏవేవో వస్తువులు- నాకు కొనిపెట్టారు. బాబా దగ్గరకు నేను వెళ్తున్నానన్న ఆనందంతో ఆయన ఎన్నో గిఫ్టులు ఇచ్చారు నాకు. బాబా దగ్గరకు వెళ్ళేందుకై బస్టాండుకు వెళ్ళిన నాకు, వీడ్కోలు చెప్పేందుకు కూడా పూనే సెంటర్ బాబా ప్రేమికులందరూ బస్టాండుకు వచ్చారు.





ఓ పేదింటి ముసలి- బాబా ప్రేమికుడయితే, ఓ చిన్న ప్యాకెట్ నా చేతికి ఇచ్చి ప్రయాణంలో ఆ ప్యాక్‌ట్ తెరవమని అన్నాడు. నేనలాగే చేశాను. ఆ తర్వాత చూస్తుము కదా. తన ప్రేమ కానుకగా - ఎన్నో స్వీట్లు ఇచ్చాడాయన. ఆ ప్రేమికుడు వృధ్ధాప్యంలో వున్నాడు. ఆదాయమంటూ ఏమీలేదు. అయినప్పటికే తన ప్రేమగా మిఠాయిల ప్యాకెట్ ఇచ్చాడు.

## నా నజర్

నేను మహాబలేశ్వర్‌కు చేరగానే విష్ణుమాస్టర్, పాద్రీ అనుకుంటా- నన్ను రిసీవ్ చేసుకునేందుకై వచ్చారు. వారితో నన్ను బాబా వుంటున్న ఆఘాఖాన్ బంగళాకు తీసుకెళ్ళారు. నేను లోపలికి వెళ్ళి మండలి వారితో కూర్చున్నాను.

నేను వచ్చానని కబురు పంపగానే నన్ను ఆ బంగళాలో పై అంతస్థులో వున్న బాబా దగ్గరకు తీసుకెళ్ళారు. బాబా మేడమీద ఆరుబయట గ్యాలరీలో పచార్లు చేస్తున్నారు. బాబా జుట్టు విరబోసుకుని వున్నారు. అప్పుడే తలారా స్నానం చేసి వచ్చారా? అన్నట్లున్నారు. నేను పైకి వెళ్ళగానే నన్ను దగ్గరగా ప్రేమగా తీసుకున్నారు. నుదిటిన ముద్దాడారు. గట్టి ఆలింగనం ఇచ్చారు. తన గదిలోకి తీసుకెళ్ళారు. ఆ గది చాలా పెద్దదిగా, విశాలంగా వుంది. బాబా తన మంచంపై కూర్చున్నారు. నన్ను ఆయనకు దగ్గర్లో కూర్చోబెట్టుకున్నారు. ఆ తర్వాత ప్రతి రెండు మూడు నిముషాలకన్నట్లు- నన్ను ముద్దాడారు.

ఆ సమయంలో బాబా తన మండలివారినెవ్వరినీ తన దగ్గరగా వుండనివ్వలేదు. నేను ప్రైమరీ తరగతి స్టూడెంట్‌ని అయినా, బాబా ఎవరినీ తన గదిలో ఉండనీయలేదు. అప్పట్లో బాబా అక్షర ఫలకం వుపయోగిస్తున్నారు. నాకు చెప్పే విషయాలు అక్షరఫలకంపై రాస్తుంటే నేను వాటిని చదివి - అర్థం చేసుకున్నాను. ఉన్నఫళంగా, బాబా ఏమన్నారో తెలుసాండి- నా చొక్కా - నిక్కరు విప్పివేయమన్నారు. నేను కొద్ది సేపు సంశయించాను. ఆ తర్వాత వెంటనే బట్టలన్నీ విప్పేసి- దిశమొలగా దూరంగా నిలబడ్డాను. నీ శరీరంపై **నా నజర్** ప్రసరించాలని- నిన్ను అలా చేయమన్నాను. తిరిగి వెంటనే డ్రస్సు వేసుకోమన్నారు. ఆ తర్వాత బాబా చెంతనే కూర్చున్నాను. జీవితంలో ఎప్పుడూ మధువు-మగువ, ధూమపానం త్రాగవద్దు- అని ఇలా కొన్ని నియమాలు చెప్పారు. అలా బాబా సమక్షంలో రెండు గంటల పైగా ఉన్నాను. ఆ తర్వాత బాబాతో కల్సి క్రింది అంతస్తుకు వచ్చి మరో సమావేశంలో పాల్గొన్నాను. నేను చిన్నవాడినే- కానీ ఏం జరుగుతోందో అన్నీ నాకు తెలుసు. ఆ సమావేశంలో డా॥ డాంకిన్- ఇతర మండలివారూ వున్నారు.

## పూనేలోని బొటానికల్‌గార్డెన్స్‌లో

ఆ దరిమలా– చాలా సంవత్సరాలకు – ఓ రోజున పూనేలోని గురుప్రసాద్‌లో బాబా మండలివారందరితో వుండగా ఆయన్ని దర్శించుకున్నాను. బాబాకు దగ్గరగా కూర్చున్నాను. ప్రతాప్ చాలా చిన్నవాడు– అతను నా దగ్గరకు తొలిసారిగా వచ్చినప్పుడు– అని, నీకు గుర్తుందా? నిన్ను బట్టలు విప్పి వేయమన్నాని గుర్తుచేస్తూ ,దిశమొలతో వుండమన్నాను. నీకు గుర్తుందా? అని బాబా ప్రశ్నించారు. ఇప్పుడు చాలా పెద్దవాడయ్యాడు. అతను నన్నెంతగానో ప్రేమిస్తున్నాడని – బాబా తిరిగి అన్నారు.

అవును బాబా! బాగా గుర్తుందన్నాను.

నీ Naked body పై నా దృష్టి ప్రసరించింది. నీవెంత అదృష్టవంతుడివో కదా? అని బాబా ఆనాటి మండలివారందరి సమక్షంలో అన్నారు.

ఆనాటి నుంచి వీలు చిక్కినప్పుడల్లా నేను అవతారుని దర్శనం చేసుకుంటూనే వున్నాను మెహెర్‌బాబా వేసవి రోజుల్లో పూనేలోని గురుప్రసాద్‌లో బస చేసేవారు. ఆ రోజుల్లోనయితే నేను దాదాపు ప్రతిరోజూ ఆయన దర్శనార్థం వెళ్ళేవాడిని. క్షణం టైం దొరికితే చాలు– గురుప్రసాద్‌కు పరిగెత్తేవాడిని. ఒక్కోసారి బాబావారే మమ్మల్ని ఫలాన, ఫలానా కార్యక్రమానికి హాజరుకమ్మని కబురు పంపుతుండేవారు. అలాంటి సమయంలో నేనెప్పుడు అలాంటి అవకాశాల్ని జారవిడుచుకోలేదు.

ఒకసారి పూనేలోని బొటానికల్‌గార్డెన్స్‌లో బాబా ఒక సమావేశం ఏర్పాటు చేశారు. ఏ కారణంగానో నన్ను ఆ సమావేశానికి పిలువలేదు. బాబావారు చెప్పిన పేర్లు అన్నింటినీ ఓ లిస్టులా రాసుకుని అందరినీ ఆహ్వానించిన వాడు – నా స్నేహితుడే. నా క్లాస్‌మీట్ కూడా. ఏమయిందో ఏమో– నా పేరు కాస్తా అతగాడు మరచిపోయాడు.

ఇదంతా ఎలా జరిగిందో ఏమో!! అందరిలో నన్నొక్కడినే వదలి బాబా సమక్షంలో జరిగే ఆ మీటింగుకు వెళ్తుంటే నేను చాలా బాధపడ్డాను. మనస్సులో ఏవేవో ఆలోచనలు వచ్చాయి. దుఖం ఆపుకోలేక ఊర్లోని నది ఒడ్డుకెళ్ళి ఒంటరిగా కూర్చున్నాను. అరే! ఇనాళ్ళనుంచి, ఇన్నేళ్ళుగా మెహెర్‌బాబాతో ఎంతో సన్నిహితంగా వున్న నన్ను ఆ మీటింగుకు పిలవలేదని– ఏదో తెలియని బాధ, వ్యధ– ఒంటరిగా వున్న నన్ను వెంటాడింది.

ఐతే, అక్కడ మీటింగు మొదలవగానే– బాబా అందరికేసి చూసి, ప్రతాప్ ఎక్కడ? అని ప్రశ్నించారు. వారందరూ అటూ ఇటూ చూసి, నేను లేనని తెలుసుకున్నారు. నేను రాలేదని చెప్పారు. ఎవరెవరిని ఆహ్వానించాలని తాను చెప్పిన వారందరి పేర్లు చూశాక,





అందులో నా పేరు లేదు. వెంటనే బాబా నా కోసం మా ఇంటికి కబురు పంపారు. నేనయితే బాధతో అక్కడా– ఇక్కడా – అంటూ, నది ఒడ్డున తిరుగుతున్నాను కదా?? అలా బాబా పంపగా వచ్చిన వ్యక్తికి నేను ఇంట్లో లేక పోయేసరికి, మా ఇంట్లో వాళ్ళకి తాను వచ్చిన సంగతి చెప్పి వెళ్ళిపోయాడు. నేను తిరిగి తిరిగి ఇంటికి వెచ్చేసరికి–మా ఇంట్లోవాళ్ళు బాబా పిలుస్తున్నారని చెప్పారు. నేను తక్షణం బొటానికల్ గార్డెన్స్‌కు ఒక్క పరుగున వెళ్ళాను. నన్ను చూడగానే నీవెందుకు రాలేదు? అని బాబా అడిగారు.

నన్ను పిలువలేదని జవాబిచ్చాను. ప్రతాప్ పేరు ఎలా మిస్సయింది అని ప్రశ్నించారు. ఎవరి దగ్గర జవాబు లేకపోయింది.

లిస్టు ఎవరు తయారు చేశారని తిరిగి బాబా ప్రశ్నించారు. ఎవరో దూరం నుంచి – దిగంబర్ గాడేకర్ అని సమాధానమిచ్చారు,

దిగంబర్ నీకు బెస్ట్ ఫ్రెండ్‌కదా. మీరిద్దరూ క్లాస్ మీట్స్ కూడా కదా. అతనెలా నీ పేరు మరచిపోయాడు ? అని బాబా మళ్లీ ప్రశ్నించారు.

లోపల్నించి తన్నుకొస్తున్న దుఖాన్ని ఆపుకుంటూ– నాకేం తెలియదన్నాను బాబాతో. సరే– దీన్నింటితితో ఆపి వేద్దాం. అన్నీ మర్చిపో– ఒక్కటి గుర్తుంచుకో అని బాబా నాతో ఇలా అన్నారు.

**Remember that all your companions in this world will be there for some years only. But, I will be your companion till the end.**

**I am your real companion**

ఈ ప్రపంచంలో నీతోటి వాళ్ళందరూ కొద్ది సంవత్సరాలే నీతో వుంటారు. నీతో ఎల్లకాలం, నీ జీవితం చివరిదాకా నీ నిత్య సహచరునిగా వుండేది నేనొక్కడినే. నేనే నీ నిజమైన సహచరుడ్ని– అని బాబా అన్నారు.

**ఇప్పటికి సుమారు గత డెబ్బై వసంతాలుకు పైగా నాకు అనుక్షణం బాబా చెప్పిన ఈ మాటలు నిత్య సత్యాలుగా వున్నాయి.**

## శ్రీకృష్ణుని విశ్వరూపదర్శనం

మరో సందర్భంలో, తిరిగి గురుప్రసాద్‌లో బాబా వున్న రోజుల్లోనే, కొందరు బాబా దర్శనం చేసుకుంటున్నారు. అందులో ఒకరు బాబా ప్రేమికుడే. అతను బాబాతో తన మనస్సులోని మాటలు చెప్తూ, బాబా నిన్ను ఈ కలియుగావతారంలో భగవంతునిగా నేను మనసార అంగీకరిస్తున్నాను. ఐతే, నా మనస్సులో అప్పుడప్పుడు అనుమానాలు

వస్తుంటాయి. అప్పుడప్పుడు మనస్సులో నీవు భగవంతుడివేనా? కాదా? అనే అనుమానాలు రేకెత్తుంటుంది. కాబట్టి గీతలో భగవాన్ కృష్ణుడు అర్జునిడికి తన విశ్వరూపదర్శనం చూపించినట్లు - నా అనుమానాలు ఫటాఫంచలయ్యేలా ఏదైనా నిదర్శనం చూపించు బాబా అని అడిగాడు. అలాంటి జ్ఞానం నీవు నాకు ప్రసాదిస్తే, నేను నిన్ను నూటికి నూరు శాతం అవతారునిగా, భగవంతునిగా నమ్మగల్గుతానని తన మనస్సులోని మాటలను ఆయన చెప్పాడు. ఇందుకు జవాబుగా,

**One should have faith in Baba without asking for anything in return** అని బాబా ఆతనితో అన్నారు.

❋❋❋

## MEHER BABA IS

గురుప్రసాద్‌లోనే మరోసారి, ఒకబాబా ప్రేమికుడు బాబాతో ఇలా అన్నాడు.

బాబా మా అబ్బాయి కాన్వెంటు స్కూల్లో చదువుతున్నాడు. అక్కడ వాళ్ళ టీచర్లు Jesus Christ చాలా గొప్పవాడు. ఆయన మాత్రమే భగవంతుని దూత అని చెప్తున్నారు. ఈ మాటలు పిల్లలపై గాఢమైన ప్రభావం చూపుతుంది కదా అంటూ, నా కొడుకయితే, మెహెర్‌బాబా మాత్రమే గొప్ప - మీరు చెప్పేది నేను ఒప్పుకోను అని టీచర్‌తో అన్నాడని చెప్పాడు. అందుకు టీచరు జీసస్ క్రీస్తు మాత్రమే గొప్ప అని తిరిగి అన్నారని, బాబా ఎదుట ఆ ప్రేమికుడు చెబితే, బాబా ఏమన్నారో తెలుసాండి.

**JESUS WAS GREAT, MEHER BABA IS**

**JESUS WAS, MEHER BABA IS**

గత అవతార కాలంలో జీసస్ గొప్పవాడు. ప్రస్తుత అవతారకాలంలో మెహెర్‌బాబానే గొప్ప అని బాబా జవాబిచ్చారు.

## స్వామీజీలు

మరో సందర్భంలో బాబా గురుప్రసాద్‌లో వుంటున్నప్పుడే ఒక స్వామీజీ 'మహారాజ్' ఎవరో బాబా దగ్గరకు వచ్చాడు. మహారాజ్ ఉదయం పూట వచ్చి బాబా దర్శనం చేసుకున్నాడు. ఆ రోజు సాయంత్రం బాబా ఆ స్వామీజీకి- తన సందేశం పంపాలనుకున్నారు. ఆ స్వామీజీ గురుప్రసాద్ నుంచి చాలా దూరంగా ఎక్కడో వుంటారు. అది వేసవి కాలం పూనేలో మండుటెండలున్నాయి. బాబా మండలిసభ్యులు సో॥ ఏరుచ్ ఎవరినో ఒకరిని ఆ స్వామీజీ ఆశ్రమానికి పంపాలని, ఎవరిని ఈ పనికి





పురమాయించాలా అనే వెదుకులాటలో వున్నాడు.

బాబా అందరికేసి చూస్తూ, నాకేసి గురిగా చూశారు. నేను వెంటనే లేచి, బాబా మీరు ఆదేశిస్తే, నేను వెళ్ళి మీ సందేశం ప్రతిని ఆ స్వామీజీకి అందజేస్తానన్నాను. ఇంత ఎండలో ఎలా వెళ్తావ్? అని బాబా తిరిగి అడిగారు. చాలా దూరం సైకిలు తొక్కాల్సి వస్తుందన్నారు. ఫరవాలేదు బాబా- నేను వెళ్ళగలను అని అన్నాను. బాబా తన సందేశాన్ని నా చేతికిచ్చారు. నేను చాలా దూరం సైకిలుపై వెళ్ళి ఆ మహారాజ్ ఆశ్రమం అడ్రస్సు వెదికి పట్టుకుని బాబా వారిచ్చిన సందేశం వారికి అందజేశాను.

స్వామీజీ నాకు తన ప్రసాదం ఇచ్చారు.

అది నోట్లో వేసుకుని వెంటనే గురుప్రసాద్‌కి వచ్చి బాబాను కలిసి జరిగిన సంగతంతా చెప్పాను. ఆ క్షణంలో బాబా నన్ను ఏమడిగారో తెలుసాండి!!

నీవేమైన ఆ స్వామీజీకి పాదాభివందనం చేశావా? అని ప్రశ్నించారు. లేదు - బాబా అని చెప్పాను. నేను మెహెర్‌బాబా పరిధిలో వుండగా, బాబా పాదాలు తప్పించి మరొకరి పాదాలు తాకను బాబా అని జవాబిచ్చాను. నా మాటలు విన్న బాబా, చాలా సంతోషించారు. ఇది చాలా ముఖ్యం.

**బాబా ప్రేమికులుగా మనం ఏ స్వామీజీ, మహరాజ్‌ల దగ్గరకు వెళ్ళాల్సిన పనిలేదు. అలా వెళ్ళాల్సిన పరిస్థితి వస్తే కూడా ఆయా స్వామీజీలకు పాదాభివందనం చేయాల్సిన పనిలేదని బాబా స్పష్టంగా చెప్పారు.**

**ఒకసారి బాబాని భగవంతునిగా అంగీకరించాక, ఆయనపైనే పూర్తి నమ్మకం వుంచాలి. అటు-ఇటు డోలాయమానం అంత మంచిదికాదు.**

అనేక సందర్భాలో బాబా అనేక సందేశాలు ఇచ్చారు.

చిన్న చిన్న విషయాలో కూడా బాబా ఎంతో నిశితంగా, ప్రేమగా మనం ఎలా నడుచుకోవాలో చెప్పారు.

## ఆలస్యంగా

ఒక సందర్భంలో నేను ఆలస్యంగా బాబా కార్యక్రమాలకు వెళ్ళాల్సివచ్చింది. ఏదో ఒక కారణంగా - ఆలస్యంగా బాబా ప్రోగ్రాంలకు వెళ్తున్నాను. బాబా భజన బృందంలో నేనూ ప్రధాన గాయకుడినే. నాకు చాలాసార్లు తోటి బాబా ప్రేమికులు చెప్పారు. ఆలస్యంగా రావద్దని. కానీ ఏం చెప్పాలి. ఒకరోజు సైకిలు లేక ఆలస్యంగా వెళ్ళాల్సి వచ్చేది. బాబా గురుప్రసాద్ మేం ఉండేచోటు నుంచి కాస్తంత దూరంగానే వుండేది. మరోసారి మరొక సమస్యవల్ల నాకు ఆలస్యమవుతుండేది.

ఒకసారి ఇలాగే నేను బాగా ఆలస్యంగా వెళ్ళాను. దాంతో నెమ్మదిగా పిల్లిలాగా వెళ్ళి అందరితో కల్సి కూర్చున్నాను. బాబా నాకేసి చూశారు. కానీ నన్ను చూడనట్లు వున్నారు. చాలామంది వచ్చి ఆయన దర్శనం చేసుకుంటున్నారు. అదే సమయంలో భజన గీతాలాపన జరుగుతోంది. బాబా ప్రేమికుడు మధుసూధన్ మాత్రం- ఈ రోజు నీపై బాబాకు చాలా కోపం వచ్చింది. నీ పని అయిపోయిందిలే - అన్నట్లు సంజ్ఞలు చేశాడు.

ఇంతలో బాబా నాకేసి చూపిస్తూ, ఒక మొద్దు కత్తితో ప్రతాప్‌ని ముక్కముక్కలు చేయాలన్నారు. పదునైన కత్తి అయితే పరపరా కత్తిరించేస్తుంది. నొప్పి అంతగా తెలియదు. మొద్దు కత్తితో కట్‌చేయడం శ్రమ- బాధ కూడా ఎక్కువ కదా! అన్నారు. బాబా అందరూ ఫక్కున కడుపార నవ్వుకున్నారు.

ఆ తర్వాతర్వాత బాబా కార్యక్రమాలకు ఠంచనుగా టైంకు వెళ్ళడం అలవర్చుకున్నాను.

## మా పెళ్ళి

మా పెళ్ళికూడా బాబా సమ్మతితో జరిగింది. మా అన్నయ్య పెళ్ళి అయిపోయాక, అతను బాబాతో నా వివాహం కూడా చేసేయాలని వుందని చెప్పాడు. నాకయితే అప్పట్లో పెళ్ళి విషయమై ఎలాంటి ఆలోచనలు లేవు. మా అమ్మ వాళ్ళు ఎవరో ఒక అమ్మాయిని చూసి నాకూ చెప్పారు. అయితే అప్పట్లో నేనంతగా సీరియస్‌గా ఆ మాటలు పట్టించుకోలేదు. ఎప్పుడయితే మా అన్నయ్య బాబా ఎదుట నా పెళ్ళి ప్రస్తావన తెచ్చాడో- బాబా నన్నొకరోజున పిలిచి- ఎవర్ని పెళ్ళి చేసుకోబోతున్నావ్? అని అడిగారు. నేను మా అమ్మా వాళ్ళు ఎంపిక చేసిన అమ్మాయి గురించి మాత్రం చెప్పాను. బాబా ఆ అమ్మాయిని గురుప్రసాద్‌కు తీసుకు రమ్మన్నారు. ఆ అమ్మాయితోపాటు ఆమె తల్లిదండ్రుల్ని కూడా తీసుకురమ్మన్నారు. వారందరి ఎదుట బాబా నన్నడిగారు. నీకు ఆ అమ్మాయి యిష్టమేనా అన్నారు. ఆ అమ్మాయిని వివాహం చేసుకుంటావా? అనీ అడిగారు. నేను "అవును" బాబా అన్నాను. అదే ప్రశ్న తిరిగి అమ్మాయిని అడిగారు. ఆమె కూడా "అవును" అని జవాబిచ్చింది.

### "MIYA BIBI RAZI TO KYA KARE KAZI"

అని బాబా తన సంజ్ఞలుతో నవ్వుతూ అన్నారు. అబ్బాయి- అమ్మాయి- ఇద్దరూ పెళ్ళికి యిష్టపడితే- పురోహితుడికి పెళ్ళి జరిపించడం మినహా మరో మార్గం ఏముంటుందని మరాఠీలో బాబా చమత్కరించారు.

అలా మాపెళ్ళయింది. ఇలా చెప్పుకుంటూపోతే అవతారుని సమక్షంలో అడుగడునా ఎన్నో విషయాలున్నాయి. చివరిగా - నా ఉద్యోగం గురించి ఓ చిన్నమాట.

నాకు సేల్స్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం వచ్చింది. అదీ ముంబాయిలో. ఈ ఉద్యోగంలో 'లంచాలు' తీసుకోవడానికి అవకాశాలు ఎన్నో వుంటాయి. బాబాకు నా





ఉద్యోగం గురించి చెప్పాను. దాంతో పూనే భజన మండలిలో నీవు చాలా ముఖ్యుడివి కదా!! ముంబాయి వెళ్తే ఎలా? అన్నారు.

ఏరుచ్- వెంటనే ప్రతాప్ నీ ప్రేమికుడిగా ఆతను ఎక్కడుంటే అక్కడ బాబా కార్యక్రమాలు చేస్తాడు బాబా అన్నాడు. ఆతని కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ముంబాయిలో ఉద్యోగానికి వెళ్ళేందుకు అనుమతించాలి బాబా అని ఏరుచ్ తిరిగి అన్నాడు

దగ్గర్లోవున్న కొందరు బాబా ప్రేమికులు వెంటనే సేల్సుటాక్స్ డిపార్ట్‌మెంట్‌లో **"ఆమ్యామ్యాలుంటాయి"** బాబా అని కిసకిసలాడారు.

వ్యాపారస్థులు పన్ను ఎగ్గొట్టేందుకై తప్పుడు లెక్కలు చూపిస్తారని, అందుకు అనుగుణంగా ఎంతోకొంత అధికారులకు ఇస్తారన్నది వారి ఆలోచన.

ఇదంతా నిజమే. మరో ప్రేమికుడు వెంటనే- నీకెవరయినా అంతో- ఇంతో- ఇస్తే- తీసుకుంటావా? అనీ అడిగేశాడు. ఎవరైనా- ఎప్పుడైనా, సంతోషంగా, తన పూర్తి అంగీకారంతో యిస్తే, తీసుకోమని - మరో ప్రేమికుడు ఉచిత సలహా ఇచ్చాడు.

ఇదంతా బాబా సమక్షంలోనే జరిగింది. ఇదంతా విన్నా కూడా, బాబా ఏమీ అనలేదు. నవ్వుతూ ముంబాయిలో ఉద్యోగంలో జాయిన్ అవ్వమన్నారు. ఉద్యోగంలో చేరిన ఏడాది/ రెండేళ్ళ తర్వాత, గురుప్రసాద్‌లో ఒకరోజున నా ఉద్యోగం ఎలా వుందని బాబా అడిగారు. మా కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించీ వాకబు చేశారు.

ఆ తర్వాత, ఎవరైనా **'బహుమతులు ఇస్తుంటే తీసుకుంటున్నావా? అనీ అడిగారు. నేనెవరినీ చేయిచాచి అడగడం లేదు బాబా అన్నాను. వారంతట వారుగా అంతో ఇంతో** యిస్తుంటే తీసుకుంటున్నానని నిజాన్ని బాబా ముందుంచాను.

ఎవరైనా ఇయ్యకపోతే బలవంతం చెయ్యొద్దు. harass చెయ్యొద్దు అని బాబా హెచ్చరించారు. నా ఆర్థిక కుటుంబ పరిస్థితి బాబాకు బాగా తెలుసు. అందుకే ఆయన ఎవరైనా ఇస్తుంటే తీసుకుంటున్నా నన్నేమీ అన్లేదు. అంతేకానీ, బహుమతులు, లంచాలు తీసుకోవడానికి బాబా అందరికీ అంగీకారం తెలిపినట్లు కాదని ప్రేమికులు దయచేసి అన్యథా భావించవద్దు.

అవతార్ మెహెర్‌బాబా మన బాగోగులు గురించి, అందునా అతి చిన్న విషయాల గురించి కూడా ఎంత నిశితంగా, సూక్ష్మంగా పరిశీలిస్తుంటారో పై విషయాలన్నింటిబట్టి పాఠకులందరికీ అర్థమవుతుంది.

అవతార్ మెహెర్‌బాబా ఈ యుగావతారుడు. ఆయన్ని అనునిత్యం స్మరించుకుంటూ తరించుదాం....జైబాబా.

# డిశంబరు 25
# మెహెరామాయి జన్మదినోత్సవం



**ఏ విధి మెహెరా నిను ప్రేమించెనో**
**ఆ విధి మము నిను ప్రేమించనీ...॥**

ఇదీ- మంత్రవాది శ్రీరామమూర్తిగారు- మెహెరా మనోహరా- తెలుగు ఆరతిలో ఆలాపిస్తారు. ఇది మనందరికీ తెలుసు.

మెహెర్‌బాబాను సాక్షాత్తూ ఈ యుగావతారునిగా 'మెహెరా' ఆరాధించింది. శ్రీ భగవంతునిగా ప్రేమించిందామె. భగవంతునికి - ప్రేమికుని మధ్య వుండే సంబంధానికి ఓ ప్రతీకగా ఆమె నిలుస్తుంది.

**'మెహెరా'** బాబా మండలి సభ్యురాలుగా పాఠకులు చాలామందికి సుపరిచయం.





ఐతే, మెహెరా తన స్వీయరచనలో తమ తొలినాళ్ళ గురించి వివరిస్తూ ఇలా అన్నారు. ఆమె మాటల్లోనే .. ...

"**మా** తండ్రిగారి మరణం తర్వాత, పూనేలోని తాడీవాలా రోడ్‌లో వుండేవాళ్ళం. మా అమ్మకు పూనేలో ఉంటున్న సద్గురు బాబాజాన్, మెహెర్‌బాబాల పట్ల అమిత ఆరాధ్య భావం పెంపొందింది. పార్శీయులకు ఆరాధ్యుడు జొరాస్టరు. మా అమ్మ మెహెర్‌బాబానే జొరాస్టర్‌గా భావించి, ఆయన పట్ల భక్తి- ప్రేమ పెంపొందించుకుంది. ఇదంతా 1920 దశకం నాటి మాట.

మా అమ్మ పేరు దౌలత్ ఇరానీ. ఆమెకు బాబా పట్ల ఆరాధ్య భావం పెరిగే కొద్దీ- ఆమె తన కుటుంబ సభ్యులందరి నుంచీ వ్యతిరేకత ఎదుర్కోవల్సి వచ్చింది.

చాటుమాటుగా బాబా- బాబాజాన్‌ల దగ్గరకు వెళ్ళి వస్తుండేది.

మా మేనమామ- మా అమ్మకు సోదరుడు- **కల్నల్ మేర్వాన్ సోరబ్ ఇరానీ (యం.యస్.ఇరానీ)** - (బాబాకు కూడా - ఇనిషియల్స్- ఇలాగా యం.ఎస్.ఇరానీ వుండేది.) ఏడెన్ లోని ఓ ఆసుపత్రిలో పనిచేసేవాడు. రెండేళ్ళకోమారు పూనే వచ్చేవాడు. మా మామయ్య చాలా గొప్ప పేరు ప్రఖ్యాతులున్నవాడు. గొప్ప ధనవంతుడు. అంతేకాదు, మా అమ్మ అంటే వారి కుటుంబ సభ్యులందరి కంటే కూడా- వల్ల మాలిన ప్రేమ. మా అమ్మకూడా- మా మమయ్య అంటే చాలా ఇష్టం. మా నాన్నగారు చనిపోయినప్పుడు కూడా, ఆ వార్త తెలియగానే- ఉన్నఫళంగా - తన ఉద్యోగానికి సెలవు పెట్టి పూనే వచ్చాడు. మా అమ్మను ఓదార్చాడు. నేనున్నానని ధైర్యం చెప్పాడు. ప్రేమగా- అన్ని విధాలా ఆదుకున్నాడు. మా అమ్మ కూడా- తన సోదరుడు సలహా- సంప్రదింపులతోనే ఏ పనైనా చేసేది. ఏ సహాయానికైనా, సంప్రదింపులకైనా మా అమ్మ అతని వైపే చూసేది.

ఓ సందర్భాన మా అమ్మ, బాబాజాన్, మెహెర్‌బాబాల వైపు ఆకర్షించబడిందని, తరచు వారి ఆశ్రమాలకు వెళ్తోందని, వారి బంధువుల ద్వారా తెలుసుకున్న మా మామయ్య ఆ విషయం జీర్ణించుకోలేక పోయాడు.

ఈ విషయమై ఆయన మా అమ్మపై అగ్గిగుగ్గిలమయ్యాడు.

పూనేలో, నడిరోడ్డుకు ప్రక్కగా, ఓ వృద్ధ ముస్లిం మహిళ దగ్గరకూ - పార్శీయుడైన మెహెర్‌బాబా దగ్గరకు మా అమ్మ తరచు వెళ్తోందని- మా బంధువులే- మా మామయ్య చెవులు కొరికారు. దాంతో ఆయన మా అమ్మపై చెప్పరాని కోపంతో "నీవు సాధువులూ- సన్యాసులంటూ తెగ తిరుగుతున్నావని నేను విన్నాను, నిజమేనా?" అని ఓ రోజున మా అమ్మను మామయ్య నిలదీశాడు. ఎందుకలా వెళ్తున్నావు? నీకేం కావాలి? నీకేమైనా డబ్బులు కావాలా?

ప్రాపంచిక భోగాలు కోసం సద్గురువుల దగ్గరకు వెళ్తారని మా మామయ్య అభిప్రాయం.

ఆధ్యాత్మికతపై అవగాహన లేనివాడాయన. నీకేం కావాలన్నా- నేను తెప్పించి ఇవ్వగలను. సాధు- సన్యాసుల దగ్గరకు దయచేసి వెళ్ళొద్దు. మనం ప్రార్థించడానికి

జొరాస్టరున్నాడు. నీ పిల్లలకు పెళ్ళిళ్ళు– మంచి సంబంధాలు నేను తీసుకొస్తాను. నేను ఘనంగా పెళ్ళిళ్లు చేయిస్తాను. పెద్ద పెద్ద వాళ్ళు ఎందరితోనో నాకు పరిచయాలున్నాయని నీకు తెలుసు. ప్రతి చిన్న విషయం నేను చూసుకుంటాను. భయపడొద్దు– అని భరోసాగా మా అమ్మకు నచ్చ చెప్పబోయాడు.

"ఐతే, నేను అక్కడికి మనశ్శాంతి కోసం, ఆధ్యాత్మికత కోసం వెళ్తున్నాను. అవి వారి దగ్గర నాకు దొరుకుతున్నాయని" మా అమ్మ కూడా ధైర్యం కూడదీసుకుని చెప్పింది.

కల్నల్ ఇరానీకి– ఈ మాటలు అగ్గికి ఆజ్యం తోడయినట్లంది. వారందరూ దొంగలు. దగుల్బాజీలూను. వాళ్ళదగ్గర ఆధ్యాత్మికత లేదు.– ఏదీ లేదు.

నీదగ్గర ఉన్నదంతా ఊడ్చుకుపోతారు. జాగ్రత్త! అని హెచ్చరించాడు.

"నీకిష్టమొచ్చింది నీవు చెప్పు. ఈ విషయంలో నేను మాత్రం నీ మాటలు వినను.

నా మార్గం– లక్ష్యం మార్చుకోలేను. వారి సన్నిధిలోనే గడపాలని నిర్ణయించుకున్నాను.

మా అమ్మకూడా ఖరాఖండిగా– మామామయ్యతో చెప్పింది.

ఈ మాటలకు మా మేనమామ దెబ్బతిన్న పులిలా ఘీంకరించాడు. తాను కూర్చున్న కుర్చీలోంచి ఒక్క ఉదుటన లేచి బయటకు వెళ్ళబోతూ దగ్గర్లోనే వున్న మెహెర్‌బాబా అందమైన ఫోటోకేసి చూశాడు. ఆ ఫోటో మెహెర్‌బాబాదేనని గుర్తుపట్టాడాయన .

ఈ ఫోటో ఎవరిది? అని తిరిగి ప్రశ్నించాడు. ఈతడినే కదా మెహెర్‌బాబా? అని పిలుస్తారని అని అన్నాడు. అవును– ఈయనే మెహెర్‌బాబా. మేం ఆయన్నే ప్రేమిస్తున్నాం, ఆరాదిస్తున్నాం, అనుసరిస్తున్నాం అని మా అమ్మ చెప్పింది.

మీకు తెలియదు. ఈతను గొప్ప ముఠా నాయకుడు Ring Leader of a gang .మెహెర్‌బాబా పాపులకు – పుణ్యులకు సమానంగా ఉంటాడని కల్నల్‌జీకి తెలియదు. కాబట్టి– మా అమ్మ ఈ దుర్మార్గుల ఉచ్చులో కూరుకు పోరాదని– ఆయన ఆవేదన. అందుకోసం – ఆయన ఎన్ని విఫల ప్రయత్నాలో చేశాడు. మా అమ్మకు మెహెర్‌బాబా పట్ల ద్వేషం కల్గించేలా ఎన్నో ప్రయత్నాలు చేశాడు.

మెహెర్‌బాబా సాకోరీలోని ఉపాసనీ మహారాజ్ శిష్యుడు. **God Realised** వ్యక్తి అని మా అమ్మ జవాబిచ్చింది.

మా మేనమామ ఏడెన్‌లో ఉండే రోజుల్లో ఓ పార్శీయుడినీ బెయిల్ ఇచ్చి జైలు శిక్ష నుంచి తప్పించాడు. ఆ పార్శీయుడు అంతగా మంచి నడవడి గలవాడు కాదు. అంతేకాదు– ఆ పార్శీ వ్యక్తి మెహెర్‌బాబాకు చాలాకాలంగా అనుచరుడిగానూ చెప్పుకుంటాడు. మెహెర్‌బాబా అనుచరులు– ఈ మాదిరి దుర్మార్గులు– అనే భావం కల్నల్ సాబ్ మదిలో గట్టిగా బలపడింది.

కానీ, ఆయనగారి ప్రయత్నాలు మా అమ్మపై ఎలాంటి ప్రభావం చూపలేదు. నేను మెహెర్‌బాబా సేవకు అంకితమయ్యానని మా అమ్మ చాలా స్పష్టంగా అర్థమయ్యేలా చెప్పింది. నేను మెహెర్‌బాబాను ఆరాధిస్తున్నాను, ప్రేమిస్తున్నాను. ఆయన ఆశ్రమంలో





వుండి తరిస్తానని పేర్కొంది. దాంతో మా మామయ్యకు మరో మార్గం లేక పోయింది. మా నుండి క్రమేణా దూరమయ్యాడు.

ఆ దరిమలా– మెహెరాబాద్‌లో బాబావారి ఆశ్రమంలో ఉండే రోజుల్లో కల్నల్ సాబ్ మరోమారు మమ్మల్ని చూడాలని వచ్చాడు. ఆయన్ని కల్సేందుకు నాకూ– మా అమ్మకు బాబా అనుమతించారు. మేం సహజంగా బాగా ఉన్నవాళ్ళం. ధనిక వర్గానికి చెందిన వాళ్ళం. ఐతే, సాదా– సీదాగా, నేత చీరలతో, నిరాడంబరంగా, గిన్నెలు తోముకుంటూ– ఎలాంటి ఆడంబరాలు లేని ఆశ్రమంలో మెహెరాబాద్‌లో ఉండడం చూసి మా మామయ్య అవాక్కయ్యాడు. ఆయన కారులో వచ్చాడు. చేతిలో కర్రతో , కారుకు ఆనుకుని మా కోసం ఎదురుచూస్తున్నాడు. మమ్మల్ని చూడగానే ఆయన మనస్సు ఆర్ద్రమైంది.

దౌలత్ ! ఈ అడవిలాంటి ప్రదేశంలో మీరు ఎలా వుండగల్గుతున్నారు. కనీసం ప్రహారీ గోడ కూడా లేని ఈ నిర్మానుష్య ప్రదేశంలో, నీ అందమైన, సుకుమార కుమార్తెలతో, చుట్టూతా ఇంతమంది పురుషుల మధ్య ఎలా వుంటున్నావ్? అంటూ అనేక కుశల ప్రశ్నలు వేశాడు.

తిరిగి– నాతో పూనే వచ్చేయండి. సుఖంగా జీవనం గడుపుదురు అని ప్రేమగా పలకరించాడు. మా అమ్మ మాత్రం చాలా నిబ్బరంగా వుంది. మెహెరాబాద్‌లోనే వుంటామని సున్నితంగా– ప్రేమగా చెప్పింది.

ఆతనికి మెహెర్‌బాబా ఎవరో తెలియదని చెప్పబోయింది... అప్పటికి మా మామయ్య ఏడెన్ నుంచి శాశ్వతంగా ఇండియాకు తిరగి వచ్చి పూనేలో స్థిరపడ్డాడు. ఆయన భార్య ఆయనకు దూరంగా తన తల్లితండ్రుల దగ్గరకు వెళ్లిపోయింది.

ఆయన సంసారం సుఖంగా లేదు. ఆయన మా అమ్మను అమితంగా ప్రేమిస్తాడని ముందుగా చెప్పానుగా. తన సోదరిని– ఆమె పిల్లలని తనతో వుంచుకుని, ఆ సోదరి పిల్లలకు పెళ్ళిళ్ళు చేసి, అల్లుళ్ళు, వారి పిల్లాపాపలతో ప్రశాంత జీవనం పూనేలో గడపాలని ఆయన కోరిక. అంతేకాదు ఆయనగారి చెల్లెలు మెహెర్‌బాబా అనే దొంగసాధువు మాయలోపడిందని, ఆ భ్రమ నుండి కాపాడాలని, తన సోదరిని ఎలాగైనా ఈ పాపప కూపం నుండి రక్షించి– తాను అండగా నిలవాలన్నది కల్నల్ సాబ్ ఆరాటం.

అయితే, మా అమ్మ అందుకు ససేమిరా అనడంతో– తనను ద్వేషిస్తోందని కల్నల్ మామయ్య మా అమ్మ పట్ల కట్టలు తెంచుకునే కోపంతో ఊగిపోయాడు.

"ఆయనికి తెలియదు బాబా సమక్షంలో మేమెంత అదృష్టవంతులమో".

ఏతావాతా– బాగా దెబ్బ తిన్న పులిలా– కల్నల్ సాబ్– మెహెర్‌బాబా పట్ల అనేక వ్యతిరేక వార్తలు– అసత్య ప్రచారం నాటి స్థానిక ఇంగ్లీషు, గుజరాతీ దిన పత్రికలో రాయించాడు. అనేక వ్యాసాలు స్వయంగా ఆయనా రాసాడు.

మెహెరుని సేవలో తరించిన మెహెరా ధన్యురాలు.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చురీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

*(గత సంచిక తరువాయి)*

మొదటి స్వర్గం - నాభి వెనుక,

రెండవ స్వర్గం - ఎడమ ఛాతీ వెనుక వుంటాయి.

ఇలానే మూడు, నాలుగు, ఐదు, ఆరు స్వర్గాలు కూడా. మూడు, నాలుగు, ఐదు, ఆరు భూమికలకి వెనుక భాగాన వుంటాయి. అంటే మూడవ స్వర్గం ఛాతీ కుడి భాగం వెనుక, నాల్గవ స్వర్గం గొంతు క్రింద భాగానికి వెనుక, ఐదవ స్వర్గం- గొంతు మధ్యకు సరాసరి వెనుక, ఆరవ స్వర్గం - భృకుటికి వెనక వున్నాయి. ఆఖరి స్వర్గం, అంటే ఏడవ స్వర్గం తల వెనుక వుంటుంది.

భగవదనుభూతి కోసం యోగులు స్వర్గ మార్గాన ప్రయాణిస్తారు. ఇదేమీ సులువైన మార్గం కాదు. ఎన్నో అడ్డంకులు ఎదురవుతాయి. వాటిని దాటడం చాలా కష్టం. అసాధ్యం అన్నా అతిశయోక్తి కాదు.

స్వర్గాల్లో కళ్ళు మిరుమిట్లు కొల్పే అద్భుతాలు ఎన్నో దర్శనమిస్తాయి. వాటివైపు ఆకర్షితులు కాకుండా వుండలేరు ఎవ్వరూ. ఒక్కసారి, స్వర్గ మహిమలకి లోనయితే, సాధకుడు ముందుకు వెళ్ళలేడు. ప్రతి స్వర్గం ఒక మహానగరం అయితే, ప్రతి భూమిక రైల్వేస్టేషను అనవచ్చు. రైలు ఎక్కితే ఏముంది, గమ్యం చేరటం ఎక్కువసేపు పట్టదు.

నగరాల్లో ఆకర్షణలు ఎన్ని వుంటాయో తెలుసుకదా. వాటిని వొక్కొటీ చూస్తూంటే సమయం ఇట్టే గడిచిపోతుంది. అందుకనే స్వర్గమార్గాన సాధన ప్రారంభిస్తే గమ్యం వో పట్టాన చేరతారని వేరే చెప్పాలా? మార్గమధ్యంలోని ఆకర్షణల ప్రభావంలో ప్రయాణం కుంటుపడుతుంది.

నిరుపేద వొకడున్నాడు.

సంపాదన లేదు.

ఉద్యోగం సద్యోగం లేదు.

బిక్షాటన అతని వృత్తి. నలభ అయిదు మంది అతని సంతానం.

పెళ్ళాం, పిల్లలతో దేశాటన చేస్తున్నాడు. బిక్షాటన చేసి వాళ్ళ కడుపు నింపుతున్నాడు.





భగవంతుడా! ఎంత కాలం ఇలా చేయను. వో పది రూపాయలు ఎవరైనా ముష్టి వేస్తే, ఈ వేళ పిల్లలకి తిండి పెడ్తాను అని మొరపెట్టుకొన్నాడు.

నన్ను దేముడు కరుణిస్తాడా అని వాపోతూ వెడుతుంటే, రోడ్డుకి వో ప్రక్కన రత్నాల రాసి కనిపించింది.

ఆహా! ఏమి అదృష్టం అని మురిసిపోయాడు.

మరి ఆ రత్నాల రాసి దగ్గర మన మిత్రుడు ఆగిపోయాడా? లేదా? అంటే, అసలు అక్కడినుంచి కాళ్ళు కదిలితే కదా!

ఓ సద్గురువు కనుక అప్పుడు వుంటే, “పిచ్చి భ్రమలో పడకురా” అని హితవు చెప్పి, ముందుకు వెళ్ళేలా చేసేవాడు.

నగరంలోకి వెళ్ళకు నాయనా! రైల్వే స్టేషనుకు వెళ్ళు అని దారి చూపించేవాడు.

మీకో మాట చెప్పనా. త్రాగిన మైకంలో వున్నవాడికి చిన్న నీళ్ళ గుంట కూడా సముద్రంలా కనిపిస్తుంది. ఫరవాలేదు రా! నేనున్నాను. నీళ్ళ గుంటలో నీకేమీ కాదు. నేను తీసుకు వెడతాను జాగ్రత్తగా, అని ఎంతగా చెప్పినా మీ మాట వినడు. పోనీ బలవంతాన నడిపిస్తే, సరిగ్గా నడుస్తాడా, అదీ వుండదు. మత్తు ప్రభావంలో గాలిలో తెలిపోతున్న భావన వచ్చి వూగిపోతూ నడుస్తాడు. అతగాడి కళ్ళకి అన్నీ భూతద్దంలో నుంచి చూసినట్లు కనిపిస్తాయి. ఇవి ఎన్ని వేళ్ళని రెండు వేళ్ళు చూపిస్తే, ఠపీమని ఇవి నాలుగు అంటాడు. తప్పురా ! ఇవి రెండువేళ్ళేరా అని ఎంత వోపికగా చెప్పినా మీ మాట పట్టించుకోడు. తన ధోరణిలోనే మాట్లాడుతాడు.

ఇది త్రాగుబోతు ప్రపంచం.

మత్తు కళ్ళకి కనిపించిందే నిజమని నమ్ముతారు.

మీరు కూడా ఇలా త్రాగుబోతు మాదిరిగా ప్రపంచమే వాస్తవమైందన్న తప్పు అభిప్రాయంలో వున్నారు.

మీరు చూస్తున్నది అంతా వో భ్రాంతి, వో కల, నిజం కాదు అని నేను చెప్పినా మీకు

కొరుకుడుపడదు.

నన్ను నమ్మండి.

నా మాట వినండి.

నన్ను ప్రేమించండి.

నా ప్రేమ వల్ల భగవంతుడు వొక్కడే సత్యము అన్న వాస్తవం వో రోజుకి మీకే తెలిసి వస్తుంది. భగవంతుడు తప్ప మిగిలినవన్నీ భ్రాంతి అని గ్రహిస్తారు అని బాబా వారు శెలివిచ్చారు.

డిసెంబరు 29వ తేదీన బాబావారు అవతార పురుషుని విశిష్టత గురించి చెప్పారు.

సద్గురువు చేసే పనులన్నింటినీ అవతారుడు కూడా చేస్తాడు.

సద్గురువుల మాదిరి తనకంటూ వో మండలిని ఏర్పాటు చేసుకొంటాడు.

**సద్గురువు తన మండలిలో వారికి భగవదనుభూతి మార్గం చూపిస్తారు.**

**ఐతే అవతారుడు ఈ వరాన్ని తన మండలిలో లేని వారికి కూడా ప్రసాదించగలడు.**

అంతర్ముఖంగా భగవంతుని పైకి దృష్టి పెట్టేవారిని కూడా తన వైపు త్రిప్పుకొని వాళ్ళకి భగవదనుభూతిని కల్పించి సాలిక్‌లుగా మారుస్తాడు.

విశ్వ కార్యక్రమాలలో బాధ్యతని కూడా వాళ్ళకి అప్పగిస్తాడు కూడా.

ఇదే అవతారుని ప్రత్యేకత.

విశిష్టత కూడా.

సాలికలు అంటే తెలుసుగా.

ఆరు చెతన్య భూమికల్లోనూ దైవీ అనుభవాన్ని ఎరుకతో అనుభవించగల యోగి పుంగవుడు సాలిక్.

కృష్ణ భగవానుడు ఇలాగే చేశాడు.

తన సర్కిల్‌లో లేని 17 మందికి భగవదనుభూతి కల్గించి, సాలిక్‌లుగా మార్చాడు.

నాకు ఇష్టమనిపిస్తే ఏం చేయగలనో తెలుసా!

కొంతమంది ఆశ్రమం పిల్లలకి వెంటనే భగవదనుభూతిని ప్రసాదిస్తాను.

ఆ అత్యున్నత స్థితినుంచి క్రిందికి తెచ్చి వాళ్లందరికీ ప్రత్యేక విధులు అప్పగించగలను.

ఇలా చేయాలంటే అందుకు తగిన సమయం రావాలి. అలానే ఈ వరం ప్రసాదించాలన్న ఇచ్ఛ నాకు కలగాలి.

ఆశ్రమం పిల్లల్లో ఎవరు అదృష్టవంతులో చూడాలి. అదృష్టం వాళ్ళ ప్రేమపై





ఆధారపడుతుంది అని బాబావారు అన్నారు.

ఎడబాటు సంగతి మరచి పోయి నన్ను ప్రేమించండి.

ఇదొక్కటే మీరు చేయాలి.

అప్పుడే నేను కనికరిస్తాను అని పిల్లలకి చెప్పారు.

ఇంకోమాట చెప్పనా!

కృష్ణావతార కాలంలో 17 గురినే సాలికలుగా మార్చాను.

ఈ అవతార కాలంలో, నాకిష్టమనిపిస్తే, 17 మందికే కాదు, చాలామందికి నా వరం ప్రసాదిస్తాను. నా కిష్టమనిపించిన వారందరినీ సాలికలుగా చేస్తాను. నాకు అంతటి శక్తి వుంది నిస్సందేహంగా.

కాబట్టి మీరు ఏం చేయాలి?

నా పట్ల మీకు ప్రేమ కలగాలి. ఆ ప్రేమ వరదలా పొంగాలి.

ప్రేమ అనే ఈ రెండు అక్షరాలకి అర్థం తెలుసా మీకు.

ప్రేమ అంటే, మీ మనస్సు, దృష్టి అంతా నా పైనే వుండాలి.

మీ ఆలోచనల్లో, మీ వూపిరిలో నేనే వుండాలి.

ఇంకేమీ వుండకూడదు అని బాబావారి ఆశ్రమం పిల్లలతో అన్నారు.

మర్నాడు మండలి వారితో మాట్లాడుతూ బాబా వో సంగతి చెప్పారు.

ఇప్పుడు నా దృష్టి పిల్లలపైనే చాలావరకూ వుంది. వీళ్ళని ఆధ్యాత్మికంగా ముందుకు తోయాలన్నది నా ఇచ్ఛ. వీళ్ళని సాలిక్‌లుగా మార్చాలన్నది నా అభిమతం. అందుకనే వీళ్ళకోసం ఆశ్రమం నడుపుతున్నాను. ఇదొక జంఝాటమే. కాదనను. కానీ మీరు చూస్తూ వుండండి. ఈ పిల్లల్లో చాలామంది ఋషులు అవుతారు. ఆ శుభ గడియ ఎంతో దూరంలో లేదు. ఈ పని అయిపోయాక నా అవతార వ్యక్తీకరణ చేస్తాను. ఇలా చేయాలంటే కెరటంలా నాకు ఇచ్ఛ పుట్టాలి. అది వొక పట్టాన రాదు. ఒక్కసారి ఆ కెరటం వచ్చి పడితే, కొంతమందికి భగవంతుడిని చూపిస్తాను. ఇంకొంతమందిని భగవంతునిలా మారుస్తాను. ఇవన్నీ వెంటవెంటనే జరుగుతాయి.

ఈ పిల్లలు ఎంతో అదృష్టవంతులు.

అందుకే వాళ్ళు నా సాంగత్యంలోకి వచ్చారు.

భగవంతుడిని కనులార చూసి తరించాలని, బ్రహ్మైక్యం పొందాలని ఎందరో యోగి పుంగవులు ఎదురు చూస్తున్నారు. వాళ్ళ కళ్ళు కాయలు కాస్తున్నాయి. కానీ భగవదనుభూతి వరం దొరకలేదు. కొంతమంది ఋషులు తల క్రిందులుగా నిలబడి

తపస్సు చేస్తున్నారు.

ఒక రోజా.. రెండు రోజులా... వాళ్ళ తపస్సు ఇరవై ఏళ్ళుగా జరుగుతోంది.

కానీ నేను వాళ్ళ దగ్గరకు వెళ్ళడం లేదు. ఎందుకో, ఆశ్రమం పిల్లలంటే నాకు వల్లమాలిన అభిమానం. వీళ్ళలో కొంతమందికి నా నిజరూపం చూసే వరం ప్రసాదిస్తాను, అని అన్నారు.

మండలివారికో పని పురమాయించారు. నన్ను అధికంగా, ఇంకనూ అధికంగా ప్రేమించమని పిల్లలకి చెప్పండి.

నా ప్రేమకి నా వరానికి అర్హులు కమ్మని హితవు చెప్పండి, అని బాబా మండలివారికి చెప్పారు.

అంతే అప్పటి నుంచి ఆశ్రమం పిల్లలు, అశ్రునయనాలతో కనిపించేవారు.

రాత్రి, పగలు, ఎప్పుడు చూసినా వాళ్ళ పరిస్థితి అంతే.

బహుశా ఆ ప్రకారంగా వాళ్ళు మనసు భారం తగ్గించుకొనేవారనుకోవాలి.

క్లాసులో పాఠం వింటున్నా, ఆడుకొంటున్నా, భోజనం చేసున్నా సడన్‌గా బావురుమని ఏడ్చేసేవారు.

గమ్మత్తు ఏమంటే, ఏడుస్తున్న సంగతి వాళ్ళకి తెలీదు.

ఏదో మనస్సులో గుబులు, బాధ కంటి నీళ్ళ రూపంలో బయటపడేది.

ఆవేళ ఆదివారం. కొత్త సంవత్సరం తొలి రోజు. ఆ వేళ వో గమ్మత్తు జరిగింది మెహెరాబాద్‌లో.

గమ్మత్తు అనేకంటే, బాబా మహిమ మెరుపులా మెరిసి అందరినీ మంత్రముగ్దులని చేసిందీ అంటే సబబు.

కొత్త సంవత్సరం తొలిరోజు అన్నాముకదా.

ఈ సంవత్సరాది 1928వ సంవత్సరానికి నాందీ పలికింది.

బాబా ఉపవాస దీక్షకి 52వ రోజు అది. ఏకాంతవాస దీక్షకి 12వ రోజు.

కొండపైనా, కొండ దిగువనా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మెహెరాశ్రమ పిల్లల కోసమే బాబావారు ఉపవాస, ఏకాంతవాస దీక్షలు పట్టారేమో అన్నట్లుంది. ఎందుకూ అంటే, పిల్లలు బాబా ప్రేమామృతంలో తేలియాడుతున్నారు.

వారి సంతోషం, ఆనందంచూస్తే దేవతలకయినా కించిత్ ఈర్ష్య కలగకమానదు. వారిపై బాబా ప్రభావం అటువంటిది మరి.

గోధూళి వేళకి బాబావారు తమ గొయ్యి గదిలో పై అరుగున కూర్చొన్నారు.





ఏదో దీర్ఘాలోచనలో వున్నారు.

ఈ వేళకి నా డ్యూటీ అయిపోయింది బాబా అంటూ, సూర్యుడు ఇంటి ముఖం పట్టాడు. అస్తమిస్తున్న సూర్యకాంతిలో మెహెరాబాద్‌కి కొత్త అందాలు వచ్చాయి.

పక్షులు తమ గూడు చేరాయి.

పిల్లలు ప్రేమాశ్రమం చేరారు.

కొండపై నిశ్శబ్దం నెలకొంది. అదొక అనిర్వచనీయమైన ప్రశాంతత.

అంతటి శాంతి, ప్రశాంతి పూరట మరెక్కడా దొరకవన్న భావన కలుగుతోంది. ఇంతలో ప్రేమాశ్రమం పిల్లలు వొక్కసారి భోరుమన్నారు. ఎక్కి ఎక్కి ఏడవ సాగారు. ఏమయింది వీళ్ళకి?

ఇప్పటివరకూ బాగానే వున్నారు కదా! సరదాగా కనిపించారు కదా!

పిల్లలు ఎందుకు ఏడుస్తున్నారో ఎవరికీ అంతుచిక్కలేదు. మండలివారు, టీచర్లు వాళ్ళని బుజ్జగించారు. లాలించారు. అయినా ఫలితం శూన్యం.

పిల్లల ఏడుపువిన్న దిగువ మెహెరాబాద్ వాసులు కొండపైకి పరుగెత్తుకు వచ్చారు. దారిన పోతున్న వాళ్ళు కూడా కొండ ఎక్కారు. 'ఏమయిందబ్బా' అన్న గాబరా వాళ్ళ మొహంలో కన్పించింది. పిల్లల్ని లాలిస్తున్న మండలివారిని చూసి, హమ్మయ్య, ఫరవాలేదు. పిల్లల బాగోగులు చూస్తున్నారు కదా, అని ఆ బాటసారులు వూపిరి తీసుకొన్నారు.

'ఏడవకండి నాయనలారా! మీకేం కాలేదు.

ఏడవకండి.

బాబావారున్నారు కదా. మీకేం కాలేదు. ఏడవకండి.

బాబా వారున్న కదా మీ బాగోగులు చూస్తారు. మీకోర్కె తీరుస్తారు, అని మండలివారు నచ్చచెప్పారు.

అయితేనేం, వాళ్ళ ఏడుపు మానలేదు.

ఏం చేయాలో పాలుపోలేదు, అటు మండలివారికీ, ఇటు టీచర్లకూ.

అయినా వాళ్ళ చేతుల్లో ఏముంది కనుక! బాబా ఆజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టని ఈ ప్రపంచంలో మీరేం చేయగలరు.

అది సరి!

ఇంతకీ మెహెరాశ్రమంలో పిల్లలు వొక్కసారిగా భోరుమన్నది ఎందుకని?

వాళ్ళకు ఏమయింది? వాళ్ళ హృదయాలు వొక్కసారిగా కరిగింది ఎందుకో ?

ఈ ప్రశ్నలకి సమాధానాలు చెప్పటం ఎవరి తరం. అవి బాబాకే తెలుసు.

ఆ వేళ ఏమయిందో తెలుసా!

గొయ్యిగది పై అరుగున బాబావారు కూర్చోగానే, ఆగది నుంచి గాలి తెర లేచివచ్చి పిల్లల్ని వుక్కిరి బిక్కిరి చేసింది. వాళ్ళ మనస్సుని తట్టి లేపింది. మత్తులో ముంచెత్తింది. వెంటనే భగవత్ప్రేమామృతాన్ని చవిచూశారు ఆ చిన్నారులు. భగవద్దర్శనం కోసం ఆత్మ పడుతున్న మూగరోదన విన్నారు. అందుకనే చూపరులకి రుధిర హృదయం, రుద్ధ కంఠం దర్శనమిచ్చాయి.

ప్రభువు హృదయాంతరాంళల నుంచి మధువు వొలకింది. ఆ మధువు సేవించి పునీతులయ్యారు చిన్నారులు.

వాళ్ళ కళ్ళ నుంచి జాలువారుతున్నది కన్నీళ్ళు కాదు ప్రేమధారలు అవి.

అయ్యో! ఈ వైనం తెలియదే ఎవరికీ? ఆరోజు ఎప్పుడొస్తుందో కదా!

పిల్లలు ఏడుస్తున్నారనుకొంటున్నారా!

అబ్బే! వాళ్ళు ఏడవటం లేదు.

భగవంతుడిని కన్నీళ్ళతో అభిషేకిస్తున్నారు.

వాళ్ళవి ఎక్కిళ్ళు కాదు.

అవి బాబా, బాబా, బాబా అన్న నిట్టూర్పులు. హృదయాంతరాలనుంచి వస్తున్న మూగవేదన అది.

వాళ్ళకి కావాల్సింది సర్వాంతర్యామి వొక్కడే. పరాత్పరుడే, వాళ్ళ వూపిరి.

వాళ్ళ ఉనికి ఆ భగవంతుడు తప్ప మరెవరూ లేరు ఆ చిన్నారులకి.

అర గంటసేపు వాళ్ళు అలా మరో ప్రపంచపు అంచులకి వెళ్ళారు.

చుట్టు ప్రక్కల ఏమవుతోంది, మండలివారు ఎంత గాభరా పడుతున్నారు వీళ్ళకి పట్టలేదు.

వారున్న మానసిక స్థితి అటువంటిది.

ఏడున్నరకు పిలుపువచ్చింది.

నా సమక్షానికి పిల్లల్ని తీసుకురమ్మని బాబావారు కబురు పంపారు.

ఏడుస్తున్న పిల్లల్ని బాబా ముందు హాజరు పరిచారు వెంటనే.

అంతే వాళ్ళ ఏడుపుకి తాళం పడింది.

ప్రేమమూర్తి దర్శనంతో ఆత్మ వూరట చెందింది.





బాబావారు పిల్లలు ఒకేమాట చెప్పారు.

"ఏడుపు మానేయండి అంటే వెంటనే ఏడుపు మానాలి మీరు", అన్నారు.

బాబా మాట వినటమే తప్ప ఎదురు ప్రశ్న వేయటం తెలియని ఆ పసికందులు తలాడించారు. నువ్వు ఎలా చెపితే అలానే చేస్తామన్నారు.

మీలో భగవత్ప్రేమ పొంగుతోంది. భగవత్ప్రేమ ఇంత చాలు.

ఇహ వద్దులే అనుకొంటూ అదిమి పెట్టకండి. ఇంకా, మరింత ప్రేమ మీలో కలగాలి. మీరు ఏడుస్తున్నామంటే భగవత్ప్రేమలో మునుగు తేలుతున్నారన్న మాట.

మీకు నా ప్రేమాశీస్సులు. నా ఆజ్ఞని శిరసావహించండి.

నాకు సర్వధా విధేయులుగా వుండండి.

నా పట్ల ప్రేమతో మీ హృదయం నిండిపోయినా సరే, నాకు విధేయులుగా వుండాలి మీరు.

మరచి పోకండి.

ఇంకోమాట. మీరు రోజుల్లా ఏడిచినా ఫరవాలేదు. ఏ హానీ కలగదు.

కానీ నేను ఆపేయండి అనగానే, మీరు ఏడుపు కట్టేయాలి. కొన వూపిరి వరకూ నా ప్రేమలో మునిగితేలిని వారికి నా అనుగ్రహం లభిస్తుంది, అని శెలవిచ్చారు.

సద్గురువు అనంత శక్తిమంతుడు. చిటికెలో అనుగ్రహం చూపుతాడు అన్నారు.

మర్నాడు, జనవరి రెండవ తేదీన ఆడుకోవటానికి ఆటవిడుపు ఇచ్చారు.

ఇరవై నిమిషాలు ఆడుకోండి మీ ఇష్టం వచ్చిన ఆట అన్నారు. ఆట స్థలంలో అడుగుపెట్టానే పిల్లల మనస్సు ద్రవించింది.

ప్రేమ ధార కురిసింది.

మళ్ళీ ఎందుకు ఏడుస్తున్నారో అంతుచిక్కలేదు.

ఇంతలో క్లాసు బెల్ వినిపించింది.

అంతే, ఏమీ జరగనట్లే పిల్లలు క్లాసుకు వచ్చి కూర్చొన్నారు. వాళ్ళ మనస్సులో ప్రేమ రోదన వినిపిస్తున్నది. కానీ పైకి నిబ్బరంగా కనిపించారు.

ఇలా రెండు, మూడు రోజులు జరిగింది. సడన్‌గా భోరుమనడం, అంత సడన్‌గాను ఏడుపు కట్టేయటం జరిగింది.

కొంతమంది పిల్లలు అయితే వొంటరిగా వో మూల కూర్చొని కన్నీళ్ళు పెట్టుకొనే వారు.

పిల్లల చేష్టల్లోని మర్మం పెద్దలకి అర్థం కాలేదు.

పిల్లల మనస్సులో ప్రేమగానం మౌనంగా జరుగుతోంది.

నిస్సందేహంగా ప్రేమగాన మధురిమలో కలుగుతున్న అనిర్వచనీయమైన ఆనందానికి ప్రతీకలు వారి కన్నీటి ధారలు. రెండురోజుల తర్వాత, మండలి వారికి బాబావారు వో మాట చెప్పారు. పిల్లల వింత ప్రవర్తనకి కారణం వివరించారు. ఈ పిల్లలిని నేనే సెలక్టు చేశాను. వొకే కారణం వల్ల అందర్నీ ఎంపిక చేయలేదు. ప్రేమ, వివేకం, మనస్సు, ఇవీ ఎంపికకి ప్రాతిపదికలు. కొంతమంది ప్రేమని మెచ్చి దగ్గరకితీస్తే, ఇంకొంతమందిని వాళ్ళ హృదయ పరిపక్వతని బట్టి సెలక్టు చేశాను. కొందరు నా దగ్గరకు రావటానికి వాళ్ళ వివేకమే కారణం. ఇక్కడున్న వాళ్ళలో ఇరవై మంది నిష్కపటులు. సరళ మనస్కులు. సద్భక్తి వీళ్ళ సొత్తు. ఈ ఇరవై మందికీ నేనంటే ఎంతో ప్రేమ. రోజురోజుకీ వీళ్ళ ప్రేమ పెరుగుతోంది. ఇది చూస్తుంటే నాకెంతో సంతోషంగా వుంది, అని బాబా అన్నారు. ఆ వెల్టి నుంచి మళ్ళీ పిల్లలకి దర్శనం ఇవ్వసాగారు.

జనవరి ఆరవ తేదీ ఉదయం ఎనిమిదింటికి ఇరవై మంది సైనికులు మెహెరాబాద్ వచ్చారు. అహమ్మద్ నగర్‌లో కంటోన్మెంటున్న సంగతి పాఠకులకి తెలుసుకదా. వీరంతా బాబా దర్శనం చేసి, ఆశీస్సులు పొందారు. వాళ్ళు వెళ్ళాక బాబా అన్నమాట పిల్లల్నీ, పెద్దల్నీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. త్వరలో వో గొప్ప సంఘటన జరగబోతోంది. సైనికుల కవాతు జరుగుతుంది. ఆ సంఘటనకి సంకేతమే ఈ వేళ సైనికులు ఇక్కడికి రావటం అని బాబా వారు చెప్పారు. ఇంతకీ ఆ రాబోయే మహత్తర ఘటన ఏమిటో వివరించలేదు.

సైనికులు వెళ్ళి పోయిన అరగంటకి నేను స్నానం చేస్తానీవాళ అన్నారు. వెంటనే హడావుడిగా వేడి నీళ్ళు రెడీ చెస్తుంటే, ఈ వేళ స్కూలుని 11 గంటలకే కట్టేయమన్నారు.

ఆ వేళ బాబా తలంటి పోసుకొన్నారు. ముందుగా నీళ్ళు పోసే భాగ్యం పిల్లలకి దక్కింది. వాళ్ళ తర్వాత మండలివారు బాబాని స్నానం చేయించారు.

స్నానం చేసిన కాసేపటికి బాబావారు అందర్నీ తమ సమక్షానికి పిలిచారు. ఈ వేళ వొక ప్రకట చేయాలి అన్నారు. నేను చెప్పదలిచిన సంగతుల్ని బెహ్రాం చదువుతాడన్నారు. బెహ్రాం తెలుసుగా మీకు, బాబా వారి తమ్ముడు.

ఆ ప్రకటన సారాంశం ఏమిటి అంటే, రాత్రి రెండు గంటలప్పుడు బాబావారు వో రహస్య గోష్ఠి జరిపారట. ఈ మీటింగ్ బాబావారి గొయ్యి గదిలో జరిగింది. ఆధ్యాత్మిక గురువులు విచ్చేశారు. వారంతా వో నిర్ణయానికి వచ్చారు. త్వరలో గొప్ప యుద్ధం మొదలవుతుందన్నారు. ప్రొద్దుట ఇక్కడికి సైనికులు వచ్చారు. చెప్పా పెట్టకుండా వచ్చారు. ధడేల్మని వెళ్ళిపోయారు. మీరు చూశారుకదా. సైనికులరాక, యుద్ధానికి సంకేతం. **(సశేషం)**





# నిజామాబాద్ సహవాస్

**-సంచారి**



అవతార్ మెహెర్‌బాబా నిజామాబాద్ సెంటర్ 37వ వార్షికోత్సవము సందర్భంగా రెండు రోజుల సహవాస్, నిజామాబాద్‌లో 5,6 డిశంబరు తేదీలలో అత్యంత వైభవంగా జరిగింది.

సుమారు 1500 మంది భక్తులు హాజరయ్యారు.

4.12.09 సాయంత్రం నుండి పలు బాబా సెంటర్‌ల నుండి ప్రేమికుల రాక, భజనలు, గానం చేశారు.

5.12.2009న వర్ల్డ్‌పార్క్ పతాకావిష్కరణ చేశారు.

శ్రీమతి జానకీ పుకార్ (హమీర్‌పూర్) ధుని ప్రజ్వలన చేశారు.

బి. రామక్రిష్ణయ్య స్వాగత ఉపన్యాసంతో సహవాస్ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

నిజామాబాద్ బాబా సెంటర్‌ను శ్రీ కాశీనాథ్ పవార్ 1965లో ప్రారంభించారు. 1972లో స్వంత భవన నిర్మాణం జరిగింది. ఈ సందర్భంగా, బాబా తన సందేశంలో **"నా నామ, సందేశాలు వ్యాప్తికి నిజామాబాద్ సెంటరు ప్రముఖ స్థానం వహిస్తుందని ఆశీర్వదించారు".** ఆ మాటలు అక్షర సత్యమయ్యాయి. వ్యవస్థాపకులు శ్రీ రెంటాల బాబా నామాన్ని నిజామాబాదు మాత్రమే కాకుండా తెలంగాణా అంతటా ఓ దావాగ్నిలా వ్యాప్తి చేసారు.

ఈ సహవాస్‌లో పాల్గొన్న శ్రీ మంత్రవాది శ్రీరామూర్తి మాట్లాడుతూ, తాను 1969 మే నెలలో పూనే గురుప్రసాద్‌లో ఏర్పాటయిన సహవాస్‌లో పాల్గొన్నానన్నారు. ఆనాడు బాబా సమక్షంలో **" శీతల చరణం, కోమల చరణం, మధుర చరణం,**

**మెహెరు శరణం"** అనే పాట పాడాను. ఆ పాట విన్న మెహెరామాయి ఎంతో ఆనందంతో ఆ పాటను నాతో రాయించుకుంది. అవతారుని పాదాలను దర్శించుకునేటప్పుడు, నా కళ్ళంబడి కారిన కన్నీటి స్ఫూర్తితో రాసిన పాట అది అని ఆయన వివరించారు.

**"మెహెర్ కవాలి"** అనే పుస్తకాన్ని శ్రీ గంగాధర్ రచించగా, శ్రీ శ్యామ్ కేరేవాలా, (మెహెరాబాద్) అవిష్కరించారు.

అనంతరం శ్రీ శ్యామ్ కేరేవాలా మాట్లాడుతూ – అజ్ఞానం ఉన్నంత వరకు మాటల అవసరం వుందన్నారు. జ్ఞానం కలగగానే మరేది అవసరం లేదు.

జ్ఞానం అంటే ఏమిటి?

నాకు ఏమి తెలిదు అన్నదే నిజమైన జ్ఞానం అన్నారు. భగవంతున్ని చేరాలంటే నిరంతరం భగవధ్యాన్నంలో వుండాలన్నారు.

ఒక నది పంట చేలకు త్రాగునీరు, విద్యుత్ ఉత్పాదనకు సహకరిస్తూనే ఏ మాదిరిగా సముద్రుడ్ని చేరడానికి తహ తహలాడుతుందో, ఆ మాదిరిగా, మనం పరమాత్ముని దగ్గరకు చేరే ఆతృతతో ఉండాలని హితవు చెప్పారు.

06.12.2009 కార్యక్రమంలో శ్రీ పి.సి. నిగమ్, (హమీర్‌పూర్) మాట్లాడుతూ ప్రేమ ఉన్నతమైందన్నారు. ప్రేమ కన్నా విధేయత ఉన్నతమైంది. . బాబా సందేశాలు యితరులకు చెప్పేటపుడు స్వంత భాష్యం చెప్పొద్దని హెచ్చరించారు.

–మెహెర్‌బాబా ఒకసారి బరోడా మహారాణి శాంతా దేవితో, నీవేమైనా అడుగు, తక్షణం ఇస్తానన్నారు. "నాకు శాంతి, ప్రేమ కావాలి బాబా" – అని ఆమె కోరుకుంది.

"శాంతి"ని నేను ఇస్తాను.

ప్రేమ కోసం హమీర్‌పూర్ వెళ్ళితే, అక్కడ నా ప్రేమికుల దగ్గర దండిగా ప్రేమ లభిస్తుందన్నారని – ఆయన ఆనాటి విషయాలు గుర్తుచేశారు.

నా అవతార కాలంలో ప్రేమ సులభంగా దొరుకుతుంది.

ఆ తర్వాత అది అతి దుర్లభం అని బాబా అన్నారు.

నా ప్రేమికుడిగా నా నామాన్ని, సందేశాన్ని వ్యాప్తి చేయటం మీ ధర్మం అని బాబా ఓ సందేశంలో తెలిపారని శ్రీ నిగమ్ గుర్తుచేశారు.

ప్రేమను తీసుకొనకలిగినవాడే, ప్రేమను యివ్వగలడు.

కనుక, భగవంతుని కోసం జీవించండి. బాబా మనిషిగా గుర్తింపు పొందండని, శ్రీ నిగమ్ అన్నారు.

పాశ్చాత్య బాబా ప్రేమికుడు, మెహెరాబాద్‌లో స్థిరపడిన శ్రీ Wards Park మాట్లాడుతూ – – **"బాబా ఓ సారి అన్నారు కదా –'నాకు ఎందరో ఎన్నో యిస్తారు. కాని నాకు కావలసింది మాత్రం ఎవ్వరు యివ్వరు" అన్నారు.** **నీకు ఏం కావాలి బాబా** అని,





గుచ్చి గుచ్చి ప్రేమికులు అడిగారు.

**"I want your weaknesses. viz . Greed, Lust, Anger etc.**.అన్నారు.

మనం అతి ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిందేమంటే – తీర్థ యాత్రలు చేయడం కన్నా సహవాస్‌లలో పాల్గొనడంలో ఆనందం ఎంతో ఉంది.

బాబా ఎవరిలో ఏ సద్గుణముంటే, వారిని తన కార్యక్రమానికి వాడుకునేవారు.

మండలి సభ్యుడైన బైదుల్‌కి గూఢచారి తత్వం ఎక్కువగా ఉండేది. అందువల్ల బాబా అతడ్ని మస్తుల అన్వేషనకై ఎక్కువగా ఉపయోగించారని Wards Park వివరించారు.

ముంబయి సెంటర్ నుంచి విచ్చేసిన మెహెర్ నోష్ మెహెతా ప్రసంగిస్తూ, నువ్వు నిస్సహాయుడివై, కృంగి పోతున్నప్పుడు, నా అభయ హస్తం నీకు లభిస్తుందని బాబా భరోసా ఇచ్చారని తెలిపారు.

నా అనుగ్రహం నీకు తప్పక ఉంటుందన్నారు బాబా.

మనం దుఖంతో ఏడ్చినపుడు కళ్ళు మనవైనా, కళ్ళంబడి కారే కన్నీరు బాబావి. మన బాధలను ఆయన పంచుకుంటారు అని మెహెతా తన స్వీయానుభవం వివరించారు.

బాబా ప్రేమికులు శ్రీ ప్రసాదరావు, శ్రీ ప్రతాప్ ఆహిర్, శ్రీ హంసపాల్, శ్రీమతి శివనాగేశ్వరి, శ్రీ పనసన్న, శ్రీ పి.ఎస్.కె.శర్మ, తదితరులు ప్రసంగించారు.

ముందుగా భజన గీతాలు – శ్రీ రాజేంద్రమెహెర్ (ఝాన్సీ), శ్రీ ప్రతాప ఆహిర్ (పూనా), శ్రీ మాణిక్ ఉబాలే,(నాగపూర్), నిజామాబాద్, సంగారెడ్డి, హైద్రాబాద్, శ్రీకాకుళం, కాకినాడ మల్లిక్ & పార్టీ, శీను & పార్టీ,(చెన్నై), వర్డ్సుపార్క్ & గోపి,(హైదరాబాద్),బుజ్జి& పార్టీ మెహరాబాద్ యుగళగానం, కుమారి సంప్రీతి, సాధన, స్నిగ్ధ, మెహెర్‌నిధి, మెహెర్ ప్రణవి, ఆశ్చర్య తదితరుల నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.

శ్రీరంగపట్నం సహవాస్‌కు సంబందించి చలనచిత్రాన్ని ప్రదర్శించారు.

తొలిరోజు సహవాస్ రాత్రి 7 గంటలనుండి సుమారు రెండు గంటలపాటు నగర పుర వీధులగుండా, అవతారుని చిత్రపటంతో నగర సంకీర్తన జరిగింది. హైదరాబాద్ ప్రేమికులు " నామ స్మరణ " సందేశాత్మక నాటికను అద్భుతంగా ప్రదర్శించారు.

ముఖ్య అతిదులకు, కళాకారులకు జ్ఞాపికలు అందజేశారు.

సెంటర్ కార్యదర్శి, శ్రీ ఎ. జనార్ధనరావు ప్రార్ధనలు, ఆరతితో కార్యక్రమం ముగిసింది.

నిజామాబాద్ సెంటర్ వారు చక్కని సహవాస్ ఏర్పాటు చేశారు.

మరింత చక్కని ఆతిథ్యం ఇచ్చారు.

నిర్వాహకులు ప్రతి ఒక్కరు అభినందనీయులు. ✲

# వార్డ్ పార్క్స్

-అన్వేషి



Meher Baba's Early Messages to the West (1932-35) అనే గ్రంథం, తాను రాయడం పూర్తి చేసినటు పాశ్చాత్య బాబా ప్రేమికుడు, మెహెరాబాద్‌లో స్థిరపడిన శ్రీ వార్డ్ పార్క్స ఇటీవల డిశంబరు 3న కోఠి సెంటర్‌లో మాట్లాడుతూ తెలిపారు. ఈ పుస్తకాన్ని "షెరియార్ పబ్లికేషన్స్, (యు.ఎస్.ఏ) ప్రచురిస్తున్నట్లు తెలిపారు.

త్వరలో ఈ పుస్తకం విడుదల కానున్నదన్నారు. కాగా ఈ పుస్తకంలోని ప్రధానాంశాలు గురించి ప్రస్తావిస్తూ- శ్రీ వర్డ్స్‌పార్క్ ఇలా అన్నారు. " మంజిల్ - ఈ- మీమ్‌లో బాబా యిచ్చిన శిక్షణ, మెహెరాబాదులో ప్రేమాశ్రమం, మెహెరాబాదు స్కూల్సు గురించిన వివరాలు చాలా కొద్దిమందికే తెలుసు. 1932–35 మధ్య కాలంలో బాబా యావత్తు ఆధ్యాత్మిక ప్రపంచంలో ఓ విశిష్ట కార్యక్రమం చేపట్టారు. ప్రాక్ పశ్చిమ దేశాలను (ఈస్ట్& వెస్ట్) కలపడం అనే కార్యక్రమం చేశారు. రెండు విభిన్న దృక్పథాలు గల తూర్పు - పశ్చిమ దేశాలలో గల ఆధ్యాత్మికతను వెలికి తీశారు. యు.ఎస్.ఎలో క్రమశిక్షణా రాహిత్యంతో మాదక ద్రవ్యాల మత్తులో హిప్పీలు ఉండేవారు. దాని నిర్మూలనకు ప్రభువు అప్పుడు చేసిన కృషి 50,60 సంవత్సరాల తర్వాత యిప్పుడు తగిన ఫలితాలను ఇచ్చిందన్నారు. ఆ వివరాలు పై గ్రంథంలో సేకరించి సంకలనపరిచానన్నారు. మెహెర్‌బాబా 1931–35 మధ్యకాలంలో నాలుగు రకాల కార్యక్రమాలు చేపట్టారు. **1931లో** – మెహెర్‌బాబా ఎక్కువగా వ్యక్తిగత ఇంటర్వ్యూలు ఇచ్చారు. వ్యక్తిగతంగా ఆయన అనేక మందిని కలిశారు. వారందరితో ముచ్చటించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకునేవారు. బాబా తన యురప్ పర్యటనా విశేషాలను చాలా గోప్యంగానే వుంచారు. ఎలాంటి ప్రచారం చేయలేదు. ఆ సందర్భంగా మెహెర్‌బాబాని దర్శించుకున్నవారు తమ ఏసుక్రీస్తు తిరిగి వచ్చినట్లు భావించారు.





**1932లో -** పలు పత్రికా ప్రతినిధులతో ముచ్చటించారు. ముందుగా తయ్యారు చేసిన తన సందేశాలు ప్రచురణార్థం వారికిచ్చారు.

**1933లో** – ఆయన వ్యక్తిగత ఇంటర్వ్యూలు ఇవ్వలేదు. అనేక ప్రచురణలు చేపట్టారు. ప్రచురణకర్తలతో పలుమార్లు చర్చించారు. రమ్జూ అబ్దుల్లా లాంటి వారిని ఈస్ట్& వెస్ట్ దేశాలలో ఎడిటోరియల్ బోర్డు సభ్యులుగా ఏర్పాటు చేశారు. ప్రచురణల కోసం భారీగానే ఖర్చుచేశారు.

**1934–35 -** మధ్య కాలంలో హాలివుడ్ చిత్ర నిర్మాతలు, దర్శకులు పలు నటవర్గం సహకారంతో **'సృష్టి పరిణామం'** ఇతివృత్తంగా చిత్ర నిర్మాణం ప్రోత్సహించారు. 1930వ దశకానికి ముందు, మెహెర్‌బాబా సద్గురు ఉపాసనీ మహరాజ్ ఆశ్రమంలో వున్నారు. మెహెర్‌బాబా తనను ఈ యుగావతారుడిగా ప్రకటించుకున్నారు. తనను కలిసిన ప్రతి వ్యక్తికీ తన దైవాంశ శక్తిని ప్రదర్శించి ఆకర్షించారు. ఎందరో ఈయన్ని సాక్షాత్తూ ఈ యుగావతారునిగా ఆరాధించారు. ఆనాడు, TIME Magazine , Daily Mirror, Liberty, Sunday Express, వంటి ప్రముఖ పత్రికలు పతాక శీర్షికలతో మెహెర్‌బాబా గురించి విస్తృతంగా ప్రచురించాయి. ఇలాంటి 170 వ్యాసాలు పైగా సేకరించడమైంది. పలు పత్రికలు ఆనాడు యూరప్ దేశాలలో అవతార్ మెహెర్‌బాబా పర్యటనా వివరాలు ప్రచురించాయి. బాబా ప్రేమికుడు, సి.బి.పర్దన్ 1930వ దశకంలో అవతారుని గురించి రాసిన అనేక వ్యాసాలు అవతారుని ఆధ్యాత్మిక విశిష్టత గురించి పాశ్చాత్య లోకాన్ని ఆలోచింపజేశాయి. ఇలాంటి ఎన్నో ఆసక్తికర అవతారుని విశేషాలను తాను సేకరించి గ్రంథస్తం చేసానని త్వరలో ఈ సంకలనం అవిష్కరించనున్నదని ఆయన అన్నారు.

# బాబాలో ఐక్యమైన కొల్లి వెంకట రత్నం

కొల్లి రామారావు, విజయనగరం భార్య శ్రీమతి కొల్లి వెంకట రత్నం డిశంబరు 10 రాత్రి ఒంటి గంట సమయంలో తీవ్ర గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆఖరి గడియల్లో ఎవరి సలహాలేకుండానే ఛాతీలో నొప్పితో బాధపడుతూ- **బాబా.. బాబా అని** ఆర్తనాదం బిగ్గరగానే ఆమె చేశారని దగ్గర్లోనే వున్న శ్రీ కొల్లి రామారావు తెలిపారు. నిత్య బాబా నామ పారాయణులకే ఆఖరి క్షణాల్లో అవతారుని తలుపు వస్తుందని, ఆమె బాబాలో ఐక్యమయ్యారని స్థానిక బాబా ప్రేమికులు పలువురు పేర్కొన్నారు. ఎలాంటి కర్మకాండలు లేకుండా, బాబా ప్రేమికుల సమక్షంలో,అవతారుని ప్రార్థనలు, ఆరతుల అనంతరం ఆమె అంత్యక్రియలు నిర్వహించామని శ్రీ రామారావ్ తెలిపారు. కాగా డిశంబరు 20 బాబా సహవాస్ విజయనగరంలో తమ స్వగృహంలో ఏర్పాటుచేశామని ఆయన అన్నారు. 2010 జనవరి 31న తాను పదవీవిరమణ చేస్తున్నానని ఆ కారణంగా అమరతిథికి మెహెరాబాద్ రాలేనని అన్నారు. మెహెరుని చేరిన శ్రీమతి వెంకట రత్నం ధన్యురాలు.

# మెహెరస్థాన్ ధర్మశాల సొసైటీ, కొవ్వూరు

అవతార్ మెహెర్‌బాబా 41వ అమరతిథి కార్యక్రమంలో పాల్గొనుటకు మెహెరాబాద్ దాకా వెళ్ళలేని బాబా ప్రేమికులు మెహెర్‌స్థాన్ ధర్మశాల సొసైటీ కొవ్వూరు మెహెర్‌స్థాన్‌లో అమరతిథి కార్యక్రమం 31.01.2010 ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించుటకు తగిన ఏర్పాట్లు చేసినట్లు శ్రీ వై.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. 30.1.2010 రాత్రి నుండి 31.01.2010 మధ్యాహ్నం వరకూ వసతి, భోజన సదుపాయములు ఏర్పాటుచేసినట్లు,ఇందుకు రూ. 75/- చెల్లించవల్సిందని అన్నారు. మరిన్ని వివరములకు శ్రీ వై.యస్.రావు కొవ్వూరు-534350, ఫోన్-9848111671/ 09011751910కు సంప్రదించగలరు..

# ఆంధ్రా రెస్టుహౌసు

**ఆంధ్రా రెస్టుహౌసును ఆంధ్రా మెహెర్‌బాబా సేవాశ్రం సొసైటీ, మెహెరాబాద్ (అరంగాం) పేరిట రిజష్టరు చేయించడమైందని శ్రీ వై.యస్. రావ్ తెలిపారు.**

**ఆంధ్రారెస్ట్‌హౌస్‌కు విరాళములు పంపగోరు బాబా ప్రేమికులు, ఆన్‌లైన్‌లో బ్యాంకు అక్కౌంటు వివరాలు ఇలా వున్నాయి. వై. సుబ్రహ్మణ్యేశ్వరరావు - 1) స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, వి.ఆర్.డి.ఇ.బ్రాంచి బ్యాంకు బ్రాంచ్ కోడ్- 10712, ఖాతా నెంబరు - 30758343908. 2) ఆంధ్రా బ్యాంకు అహమ్మద్ నగర్- బ్రాంచ్ కోడ్- 0717 ఖాతా నెంబరు- 071710011011717**

# వివాహం

శ్రీమతి మెహెర ప్రియ, శ్రీ రాజగోపాల్ గార్ల పుత్రిక, చి॥ల॥సౌ॥ ధీరస, (మెహెర్‌బాబా పత్రిక వ్యవస్థాపకులు, శ్రీ దశిక ప్రసాదరావుగారి ఏకైక మనుమరాలు) వివాహము చి॥ ఉదయ్ కిరణ్‌తో, టి.యన్.ఆర్. పోర్ట్, సుశీల హోల్, డాక్టర్స్ కాలనీ, ఎన్.టి.ఆర్. నగర్, హైదరాబాద్‌లో 27.11.2009, శుక్రవారం ఉ. 5.24 ని.లకు ఘనంగా జరిగింది.

## పత్రిక పదివేల సైన్యంబు

మెహెర్‌బాబా పత్రికను చదవండి! మెహెర్ నామవ్యాప్తికి దోహదపడండి. ఒక్కొక్కరూ ఐదుగురినైనా క్రొత్త సభ్యులుగా చేర్పించండి!!

మీ స్నేహితులు, బంధువులను ముందుగా ఇందులో ఎంపిక చెయగలరు.





# అనకాపల్లి

15.11.2009న అనకాపల్లి బాబా సెంటరు 21వ వార్షికోత్సవం, అనకాపల్లి బొజ్జన్న కొండ దగ్గర ప్రేమిక సహవాస్ జరిగినది. సుమారు 500 మంది వివిధ సెంటర్ల బాబా ప్రేమికులు హాజరు అయినారు. సుమారు 1000 మంది బీదలకు అన్నదానం జరిగినది.

కాకినాడ మల్లిక్ బృందం సంకీర్తన,బాబా పాటలు ఆలాపించినారు. శ్రీమతి సుబ్బలక్ష్మి గారు (విజయవాడ) ముఖ్య వక్తగా బాబా విశిష్టత గురించి తెలియజేసినారు. తదుపరి శ్రీ యం. పనసన్న, మండపేట, శ్రీ తిరుపతి శర్మ, శ్రీ భువనేశ్వర రావు,శ్రీమతి లక్ష్మి గార్లు బాబా గురించి ప్రసంగించినారు.

*- గంగుపాం నాగేశ్వరరావు*

# న్యూ ఢిల్లీలో

న్యూ ఢిల్లీలో మెహెర్ ప్రేమ్ మేళా 2009 డిశంబరు 1 నుండి 3 వరకు ఘనంగా జరిపినట్లు సమాచారం అందింది.

# శ్రీకాకుళం కేంద్రం

22.11.2009 ఆదివారం ఎచ్చెర్ల గ్రామం, ఎన్.హెచ్.5 రోడ్‌కు ఆనుకొని ఉన్న శ్రీకాకుళంకు 9 కి॥మీ॥ దూరంలో గల మామిడితోటలో వన విహారయాత్ర, బాబా సత్సంగ్ ఏర్పాటు చేసినట్లు శ్రీ పి.వి.రంగప్రసాద్, కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

# అవతార్ మెహెర్‌బాబా కేంద్ర మార్గదర్శి'

రాష్ట్రంలోగల పలు బాబా సెంటర్ల నిర్వాహకులు తమ బాబా సెంటర్ విశేష ప్రాముఖ్యతలను వివరిస్తూ జత ఫోటోలు జత పరచి, పోస్టల్ అడ్రస్సుతో సవివరంగా పంపినట్లయితే, **'అవతార్ మెహెర్‌బాబా కేంద్ర మార్గదర్శి'** పేరున సంకలన గ్రంథం ప్రచురించగలమని, శ్రీ వల్లూరి నాగేశ్వరరావు, విశాఖ ఒక ప్రకటనలో తెలిపారు. ల

రైల్వే స్టేషన్/ బస్ స్టేషన్‌ల నుండి ఆయా బాబా సెంటర్‌లకు ఎలా చేరుకోవాలో కూడా వివరంగా రాసి పంపాలని ఆయన కోరారు.

మరిన్ని వివరాలకు- మెహెర్‌శ్రీ పెన్ ఫౌండేషన్ C/o. వల్లూరి నాగేశ్వరరావు, డో. నెం.10-1-61, మెహెర్‌నగర్, పాతగాజువాక, విశాఖపట్నం - 530026, సెల్-9948281785 సంప్రదించగలరు.

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

**రా**హూరి ఆశ్రమం ముఖ్యముగా పిచ్చివారి కొరకే. అనగా మామూలుగా ఆ చుట్టుపట్ల నగరములలోనూ, గ్రామములలోను ఉన్న మతి చెడినవారి కోసము ఏర్పడినది. కొద్దిమంది భగవంతుని పిచ్చిపట్టినవారు ఉన్నారు. కాని చాలామంది ఏదో ఒక విధంగా తయారయిన మతిభ్రష్టులు. వారికి అధ్యాత్మికత్వంతో సంబంధంలేదు. తరవాత ప్రారంభింపబడిన మస్తు ఆశ్రమములతో సంబంధంలేకుండా ఇది వేరుగా ఉన్నప్పటికి బాహ్యకార్యక్రమాలలో ఉన్న సారూప్యమువలన వాటికి ఇది ప్రారంభమందలి మంగళాచరణముగా పరిఢవిల్లినది.

బాబా కార్యక్రమాలలో అగ్రస్థానము వహించిన రాహూరిలో ప్రారంభమయినప్పటికి, ఈ పిచ్చివారి ఆశ్రమ చరిత్ర కొన్ని చిక్కులతో కూడియుండెను. తరువాత ఈ ఆశ్రమం మెహెరాబాదుకు, బెంగుళూరుకు మార్చబడెను, మెహెరాబాద్‌లో ఉన్నప్పుడు ఆశ్రమము తన జీవితమునందు పరాకాష్ఠ నందినది. దీనికి కారణము సెప్టెంబరు 1938లో ఆశ్రమవాసులు వేసిన ఒక నాటకము. ఈ నాటకం తరువాతనే ఆశ్రమంలో సగంమంది పంపివేయబడిరి. అప్పటినుండియు బాబా తన శక్తులను ఇతర కార్యములందు కేంద్రీకరింపసాగిరి. ఈ పిచ్చివారి ఆశ్రమము పూర్వీకులు వచింపగలరీతిని నెమ్మదిగా క్షీణదశకు వచ్చి తుదకు 1940 శరద్రుతువు నాటికి అంత మొందెను.

ఈ పిచ్చి ఆశ్రమ చరిత్రయందు మొదట రాహూరిని వర్ణించి తరవాత ఆశ్రమవాసులగురించి కొంచెము ముచ్చటించి, ఆఖరున ఆశ్రమముయొక్క కదలికల గురించి కొంతవరకు చెప్పెదను.

అహమద్‌నగర్ నుంచి నాసిక్ వెళ్ళేమార్గంలో అహమద్‌నగర్‌కి ఉత్తరంగా 30 మైళ్ళ దూరంలో రాహూరి ఉన్నది. మెహెరాబాద్‌లోని శాశ్వత నివాసమునకు నాసిక్‌లో పాశ్చాత్య శిష్యమండలికొరకు ఏర్పాటుచేయుచున్న "రిట్రీట్" అను ఆశ్రమమునకు మధ్యనుండుటచే రాహూరికి ప్రాముఖ్యత కలిగినది.

రాహూరి పవిత్ర గోదావరిలో కలియు ఒక ఉపనదీ తీరమున వృక్షములతో నిండియున్న ఒక చిన్న నగరము. అక్కడి ఆశ్రమము ఒక నారింజ తోటలో నిర్మింపబడెను. అక్కడ బాగా ఎత్తుగా పెరిగి విశాలముగా విస్తరించి పెద్దపెద్ద మామిడి వృక్షములనేకములు ఆ యాశ్రమమునకు శోభకలుగచేయుచున్నవి.

ఇటువంటి ఆకర్షణీయమైన అసామాన్యపరిసరములలో కొన్ని పాకలు నిర్మింపబడెను. బాబా కొరకు ప్రత్యేకముగా ఒకే గది గల ఒక కుటీరము తయారు చేయబడెను. అక్కడ





ఒక అస్పత్రికూడా తెరువబడెను. ప్రారంభించిన ఒకటి రెండు వారములకే ఆ గ్రామీణ ప్రాంతమంతటికి ప్రసిద్ధినొందెను. ప్రతి దినమును వందలకొలది రోగులు– చాలామంది మారుమూల అడవి మార్గములలోనున్న అనేక కుగ్రామములనుండి ఈ ఆస్పత్రికి మందులకొరకు వచ్చుచుండిరి. నీలు (డాక్టర్ యన్.యన్.గెడ్సే) ఆ ఆస్పత్రిలో ఉదయాస్తమయములు పనిలో నిమగ్నుడై యుండెడివాడు.

1936 ఆగస్టు నాటికి ఆశ్రమము అన్ని విధములా స్వయం సంపూర్ణముకాగా పిచ్చివారిని, భగవదున్మత్తులను రాహూరికి తీసికొనివచ్చుటకు అనేకులు పంపబడిరి. ఆశ్రమ నిర్వహణ ఫ్లీడర్, బైదుల్‌ల చేతులలో ఉంచబడినది. అప్పుడప్పుడు ఫ్లీడర్ ఆశ్రమ వాసులుగా నుండుటకు బాబా కార్యమునకు తగినవారిని ఎంచి తోడ్కొని తెచ్చుటకు వెళ్ళుచుండుటవలన, బైదులే ఆశ్రమ వ్యవహారములన్నీ చూచుకొనుచుండెను.

పైకి కనుపించుచు బాబా గావించు బాహ్య కార్యములు ఏమనగా ఆశ్రమ వాసమునకు వచ్చినవానికి రాగానే ముందుగా క్షౌరముగావించి స్నానముచేయించి తదుపరి మంచి బట్టల కట్టనిచ్చి, వానిని భుజింపచేయుట, ప్రతి రోజు ఆశ్రమములోని మరుగు దొడ్డిని శుభ్రము గావించుటకూడా వారిపనే. తరవాత బాబా స్నానముచేసి, ఆశ్రమ వాసులలో కొందరి పాతవారితో ఏకాంతముగా కూరుచుండుట. ఈ విధముగా ఉచ్చనీచములనక వారి శక్తినంతయు ధారపోయుచూ, సేవచేయుచూ, తానే యజమానియు తానే పరిచారకుడునై యొప్పుచుండెను.

విశాలమైన ఆశ్రమవనవాటిక యొక్క హద్దులను మీరి సంచరించకుండా లోపలనుండునంతలో అందరికి సర్వవిధముల స్వేచ్ఛ ఈయబడినది. ఎవరు ఏది కావలయునని అడిగినను ఇవ్వబడుచుండెను. ఇదవరకెన్నడు వారికి లభించియుండని మనోజ్ఞమైనటువంటిన్ని బలవర్ధకమైనటువంటిన్ని మృష్టాన్నభోజనము పెట్టబడు చుండెను. వీరి భౌతికావసరములను కనుగొనుచూ సరిగా అమర్చి పెట్టుటలో బహుశా అసాధారణమైన విషయమేమీలేదు. బాబా పని అంతటితో ఆగలేదు. నిజముగా దానికంత ప్రాముఖ్యము లేనేలేదు. వట్టి మామూలు చిన్న చిన్న పనులలో కూడా బాబా అవి చేయునపుడు మానవత్వముతోను దివ్యత్వముతోను చేయువారు చల్లని నిశాసమయమున సంపుష్పితములైన తరువులుగల ఉద్యానవనమునుండి వీచుపవనముతో నేతెంచు సుగంధ సౌరభమువలె బాబా యొక్క నిస్వార్థ నిర్మల ప్రేమయొక్క నిగ్గు, భగ్నములు చిద్రములు అగువారి మానసవీధుల యంధకారమునందు చొచ్చుకొని పోవునపుడు వారు వారివారి వింత విధములలోనే దాని హాయి ననుభవించి బాబాకు తిరిగి వారి ప్రేమను ప్రసరింపజేతురు. చాలా మంది బాబాను దివ్యావతారునిగా పూజింతురు.

***(సశేషం)***

# అమరతిథికి సిద్ధమౌతున్న ఆంధ్రా రెస్ట్‌హౌస్

అమరతిథి సందర్భంగా, ఆంధ్రా రెస్ట్‌హౌస్‌లో సుమారు 110 మందికి పైగా భోజన వసతి సౌకర్యాలు కల్పించనున్నామని కార్యదర్శి వై.యస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. క్రింది అంతస్థులో జీవిత సభ్యులకు, వృద్ధులకు, పై అంతస్థులో ఇతరులకు కేటాయించనున్నామని ఆయన అన్నారు. ఆరోగ్య పరిస్థితి, వయస్సునుబట్టి అదనపు చార్జీలతో మంచాలు కేటాయించనున్నా మని ఆయన అన్నారు. మొత్తం 30 మందికి మాత్రమే మంచాలు కేటాయించగలమని, మిగిలినవారందరికీ **సి, డి -** హాస్టలు మాదిరి బస ఏర్పాట్లు చేయనున్నామన్నారు. 29.1.2010 నుండి 1.02.2010 వరకు బస ఏర్పాట్లకై ఒక్కొక్కనికి రూ.100/- చొప్పున, భోజనం, టిఫిన్, కాఫీ/టీలకై రోజుకి రూ.75/- చొప్పున వసూలు చేయవలెనని ప్రతిపాదించినట్లు శ్రీ రావ్ చెప్పారు. **ఆసక్తిగలవారు తమ వివరాలు ఈ క్రింది అడ్రస్సుకు తక్షణం పంపవల్సింది.** శ్రీ వై.యస్.రావ్, సెక్రటరి, ఆంధ్రా రెస్ట్‌హౌస్, బి.యస్.ఎన్.ఎల్. టవర్ ఎదురుగా, మెహెరాబాద్ - 414006 (ఆరంగాం), అహ్మద్‌నగర్ జిల్లా, మహారాష్ట్ర. ఫోన్- 09848111671, 09011751910 సంప్రదించగలరు.

# మెహెర్ చాలీసా

## 2010 జనవరి సంచికలో

బాబా ప్రేమికుడు, హమీర్‌పూర్ నివాసి, అవతారునికి అత్యంత సన్నిహితుడైన - శ్రీ కేశవ నారాయణ్ నిగమ్ హిందీలో మెహెర్ చాలీసాను రాసారు.

మెహెర్ చాలీసాను పఠించే తెలుగువారు కూడా చాలామందే వున్నారు. అమరతిథి రోజున శ్రీమతి కుసుమ్ & పార్టీ, ఢిల్లీ బాబా సెంటర్, మెహెర్ చాలీసాను ఉదయం 7 గంటల తర్వాత, బాబా సమాధి దగ్గర ప్రార్థనలు అయిన వెంటనే, దగ్గర్లోని స్టేజిపై చాలీసాను ఆలాపించడం బాబా ప్రేమికులు చాలామంది గమనించే వుంటారు. అయితే, మెహెర్ చాలీసా ప్రతులు నేడు అలభ్యంగా ఉన్నాయి. మెహెర్ చాలీసాను ఆలాపించేవారూ తక్కువవుతున్నారు. కాగా సికింద్రాబాద్‌లోని మారేడ్‌పల్లిలో వుంటున్న శ్రీమతి శ్యామలగారి దగ్గర చిరిగిపోతున్న,పూర్తిగా జీర్ణావస్థలో ఉన్న చాలాకాలం క్రితం హమీర్‌పూర్ సెంటర్ వారు ప్రచురించిన మెహెర్‌చాలీసా పుస్తకాన్ని చూసి, తెలుగు బాబా ప్రేమికుల కోసం, మెహెర్‌బాబా మాస పత్రిక పాఠకుల కోసం, ఆ చిరుపుస్తకాన్ని అడిగి తీసుకున్నాం. అంతేకాదు, మెహెర్ చాలీసాను ప్రత్యేకంగా 2010 జనవరి సంచికలో ప్రచురించాలని ప్రతిపాదించాం. తెలుగు, హిందీలలో ఏకకాలంలో సరిచూసుకుంటూ మెహెర్ చాలీసా పఠించేలా తగిన ప్రచురణ ఏర్పాట్లు చేశాం. మరి, 2010 జనవరి సంచిక కోసం ఇప్పటినుండే వేచి చూడండి.

*- ఎడిటర్...*





# జీవిత సభ్యత్వం

## 2009 నవంబర్ - డిశంబర్ నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | డిశంబరు 09 | శ్రీ యం.వి.వి.రమణారెడ్డి | రు. 500.00 |
| 2. | డిశంబరు 09 | శ్రీ శ్రీకుమార్, హైదరాబాద్ | రు. 1000.00 |
| 3. | డిశంబరు 09 | శ్రీ టి. చంద్రశేఖర్, నిజామాబాద్ | రు. 1000.00 |
| 4. | డిశంబరు 09 | శ్రీ రమేశ్, వరంగల్లు | రు. 500.00 |
| | | **మొత్తం** | **రు. 3,000.00** |

# జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది. ఒక్క పైసా కూడా పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించలేదు.

4) జీవిత సభ్యత్వం చెల్లించిన సభ్యులు తాము ఎప్పుడు పత్రిక వద్దని కోరితే, తక్షణం, వారు చెల్లించిన జీవిత సభ్యత్వం మొత్తం, వడ్డీ లేకుండా అసలు వాపసు ఇవ్వడమవుతుంది.

5) వార్షిక సభ్యత్వం రూ.100/- 5) మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది.

6) బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు

**మా అడ్రస్: ఎడిటర్, మెహెర్‌బాబా,**

**గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్,**

**యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ,**

**సికింద్రాబాద్-500 087, ఫోన్: 99595-53218.**